నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శుక్రవారం 03, ఫిబ్రవరి 2023 | 16 పేజీలు





## ప్రతి ఒక్కరూ బాగుపడాలన్నదే కేసీఆర్ సంకల్పం

రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి



2లో...

# ఏకలవ్య గురుకుల పాఠశాలల బలోపేతానికి చర్యలు






## పోస్టుల భర్తీకి బడ్జెట్ కేటాయింపు

**నడిగూడెం, ప్రభాతవార్త :** దేశంలో షెడ్యూలు తెగల విద్యార్థుల అభ్యున్నతికి భారత గిరిజన వ్యవహారాల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో దేశంలో 284 ఏకలవ్య మోడల్ గురుకుల స్కూల్స్‌ను నిర్వహిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో 23 పాఠశాలలు ఉన్నాయి. ఎస్టీ జనాభా ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో, ఆవాసాలలో గిరిజన, ఆదివాసీ విద్యార్థులను విద్యలో ప్రోత్సహించేందుకు ఈ పాఠశాలల ప్రారంభానికి కేంద్ర ప్రభుత్వం పూనుకుంది. పాఠశాలల్లో విద్యార్థులకు పూర్తి స్థాయి సౌకర్యాలు కల్పించడంతో పాటు నాణ్యమైన విద్యనందించేందుకు పోస్టుల భర్తీకి కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయించింది.

2లో..



# ఘనంగా ఎదుర్కోలు మహోత్సవం

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:** యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహాస్వామి వారి క్షేత్రం పాత గుట్టలో గురువారం సాయంత్రం ఎదుర్కోలు మహోత్సవం అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆలయ అధికారులు, ఉద్యోగులు రెండు గ్రూపులుగా విడిపోయి ఎదుర్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ స్వామి వారు అశ్వ వాహనంపై మంటపం వద్దకు విచ్చేయగా మంత్రోచ్చారణలతో కార్యక్రమం జరిగింది. ముహూర్తాన్ని ఆలయ ప్రధాన అర్చకులు నల్లంతిగల్ లక్ష్మీనరసింహా చార్యులు నిర్ణయించారు. అంతకుముందు శ్రీ స్వామి వారు సింహ వాహనంపై ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ గజవెల్లి రమేష్‌బాబు, ఆర్‌జెసి రామకృష్ణారావు, ఇతర అర్చకులు, అధికారులు, ఉద్యోగులు ఉన్నారు. మూలమంత్ర, మూర్తిమంత్ర జపాలు పవనాలు నిర్వహించారు.

# ప్రభుత్వ భూములు కబ్జా

కదలని అధికార యంత్రాంగం

ఆనవాళ్ళు కోల్పోతున్న చిన్న నీటి వనరులు



**గుండాల, ప్రభాతవార్త :** ప్రభుత్వం ఒక వైపు, ప్రభుత్వ భూములను కాపాడేందుకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తున్న గుండాల మండలంలో మాత్రం ప్రభుత్వ భూములు యథేశ్చగా కబ్జాకు గురవుతున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. గుండాల మండలంలో సుమారుగా 5853.25 ఎకరాల ప్రభుత్వ భూములు ఉన్నట్లు అధికారులు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. సుమారుగా 2,402 ఎకరాల భూములను భూమి లేని నిరుపేదలకు, ఇండ్ల స్థలాల నిమిత్తం పంపిణీ చేసినట్లు రికార్డులు వెల్లడిస్తున్నారు. ఇదిలా ఉండగా భూమి మీద పడే ప్రతి నీటి బొట్టును స ద్వినియోగం చేసుకునేందుకు ప్రభుత్వం ఏటా కోట్లాది రూపాయలు వెచ్చిస్తుంది. ఇటీవల కొంతమంది రియల్‌ఎస్టేట్ వ్యాపారులు చెరువు శిఖం, కుంట శిఖాలకు భూముల సమీపంలో భూములు కొనుగోలు చేస్తూ

2 లో..

# పటిష్టమైన పోలీస్ బందో బస్తు

1850 మంది పోలీస్ సిబ్బంది, 500 మంది వాలంటీర్స్‌తో మూడు విడతల్లో భద్రత

జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్

**సూర్యాపేట, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** ఫిబ్రవరి 5వ తేదీ నుండి జరగనున్న దురాజ్‌పల్లి పెద్దగట్టు జాతర పోలీస్ బందోబస్తు ఏర్పాట్లకు సంబంధించిన సమీక్ష సమావేశం గురువారం జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులతో పోలీస్ కార్యాలయం నందు నిర్వహించారు. జాతర సందర్భంగా

2లో...



## ఏకలవ్య గురుకుల పాఠశాలల బలోపేతానికి చర్యలు

**(మొదటి పేజీ తరువాయి..)**

ఈ నెల 1న కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రూ. 5,943 కోట్లు కేటాయించారు. దేశవ్యాప్తంగా ఏకలవ్య ఆదర్శ పాఠశాలల్లో రూ. 38 వేల పైచిలుకు అధ్యాపక, అధ్యాపకేతర పోస్టులను భర్తీ చేస్తామని కేంద్ర మంత్రి పార్లమెంట్‌లో ప్రకటించారు. ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడంతో పాటు దేశవ్యాప్తంగా మూడున్నర లక్షల పైచిలుకు విద్యార్థులకు ఆశించిన స్థాయిలో విద్యాబోధన చేసేందుకు పోస్టుల భర్తీలో భాగంగా సరిపడా బడ్జెట్ కేటాయించారు. ఈసారి విద్యా రంగానికి కేంద్ర ప్రభుత్వం అధిక బడ్జెట్‌ను కేటాయించడం గమనించదగ్గ విషయం. దీంతో తెలంగాణ రాష్ట్రంలోని ఏకలవ్య ఆదర్శ పాఠశాలల్లో పూర్తి స్థాయి సౌకర్యాలు కలగనున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో 23 పాఠశాలల్లో రెగ్యులర్ ఉపాధ్యాయులను నియమించనున్నారు. ప్రిన్సిపాల్స్, పిజిటి, టిజిటిలతో పాటు అధ్యాపకేతర సిబ్బంది కొరత కూడా తీరనుంది. ప్రస్తుతం ఎక్కువ శాతం మంది తాత్కాలిక, ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికపై పనిచేస్తున్నారు. రాష్ట్రంలోని 23 ఏకలవ్య ఆదర్శ పాఠశాలల్లో 500-600 మంది బోధనా సిబ్బందిని భర్తీ చేయనున్నారు. వార్షిక బడ్జెట్‌లో పోస్టుల భర్తీ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడంతో గిరిజన వర్గాల నుండి హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. గిరిజన జనాభాను బట్టి రాష్ట్రంలో మరికొన్ని ఏకలవ్య మోడల్ గురుకుల పాఠశాలలు మంజూరు చేసే అవకాశం లేకపోలేదు. ఇదిలా ఉండగా ఒక్కొక్క సెక్షన్‌లో 30 మంది విద్యార్థుల చొప్పున అడ్మిషన్లు ఇస్తారు. 6వ తరగతి నుండి ఇంటర్మీడియెట్ వరకు పాఠశాలల్లో తరగతులను నిర్వహిస్తారు. పోటీ పరీక్షల్లో సాధించిన మార్కులు, ప్రతిభ ఆధారంగా అడ్మిషన్స్ కల్పిస్తారు. ఉచిత విద్య అందిస్తారు. సరిపడా ఆటస్థలం, తరగతుల నిర్వహణకు భవనాలు, విద్యార్థుల నివాసానికి డార్మిటరీ, భోజన సౌకర్యం నిమిత్తం డైనింగ్ హాల్, మంచి నీరు, విద్యుత్, మరుగుదొడ్లు తదితర సౌకర్యాలు విద్యార్థులకు కల్పిస్తారు. నాణ్యమైన విద్యను కూడా అందిస్తారు. దీంతో సదరు పాఠశాలల్లో చేరేందుకు గిరిజన, ఆదివాసీ విద్యార్థులు ఆసక్తి చూపుతున్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం పాఠశాలలను పటిష్టపరిచేందుకు బడ్జెట్ కేటాయించి ఆశించిన లక్ష్యం నెరవేర్చేందుకు చర్యలు తీసుకుంటుంది.

## ప్రభుత్వ భూములు దర్జాగా కబ్జా

**(మొదటి పేజీ తరువాయి..)**

ప్రభుత్వ భూములను దర్జాగా ఆక్రమణ చేసుకోవచ్చుననే దురుద్దేశ్యంతో లక్షలు విలువ చేసే భూములను కరగదీసున్నారన్న విమర్శలు సైతం లేకపోలేదు. మండలంలోని పెద్దవడిశల, తురకలశాపురం, గుండాల, మరిపడిగ, వెల్మజాల, తదితర గ్రామాలలో చెరువు శిఖం, కుంట శిఖం భూములు దర్జాగా ఆక్రమణకు గురువుతున్నాయని జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదులు వెళ్ళినా సంబంధిత అధికారులు మొక్కుబడిగా సర్వే చేసి చేతులు దులుపుతున్నారని పలు గ్రామాల వ్యవసాయ రైతాంగం ఆరోపిస్తున్నారు. లక్షలు విలువ చేసే భూములను కొంతమంది రియల్ ఎస్టేట్‌వ్యాపారులు తమ వెంచర్‌లకు సమీపంలోని ప్రభుత్వ భూములను దర్జాగా ఆక్రమించుకుని ఇండ్ల స్థలాల ప్లాట్‌లను తయారు చేసేందుకు పావులు కదుపుతున్నా సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ఇటీవల గుండాల మండల కేంద్రంలోని ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురవుతున్నట్లు వార్తలు రావడంతో స్థానిక రెవెన్యూఅధికారులు స్పందించారు. దీంతో రియల్ ఎస్టేట్ వ్యాపారులు కాస్త వెనకడుగు వేసినట్లు అనిపిస్తుంది. ఇదిలా ఉండగా మండల పరిధిలోని సుద్దాల గ్రామంలో దేవాదాయ శాఖ పరిధిలో సుమారుగా 54.12 ఎకరాలు, మాసానుపల్లి గ్రామంలో 10.09 ఎకరాలు, బ్రాహ్మణపల్లిలో 26.05 ఎకరాలు, తురకలశాపురం గ్రామంలో 9.14 ఎకరాలు ఉన్నాయి. అలాగే వక్ఫ్‌బోర్డ్ పరిధిలో తుర్కనశాలపురం గ్రామంలో 29 ఎకరాలు, మాసానుపల్లి గ్రామంలో 3.16 ఎకరాల భూములు ఉన్నాయి. ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురికాకుండా చూడాల్సిన అధికారులు విలువైన ప్రభుత్వ భూములు రోజురోజుకు తరిగిపోతున్నా సంబంధిత అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. రియల్ ఎస్టేట్ గుప్పెటల్లో కరిగిపోతున్న లక్షలు విలువ చేసే ప్రభుత్వ భూములు కరిగిపోతున్నాయి. ఇటీవల ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పనుల నిమిత్తం ప్రభుత్వ భూములు లభించక అనేక భవన నిర్మాణాలు ముందడుగు పడడం లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రజల సౌకర్యాల నిమిత్తం వినియోగిం చుకోవాల్సిన ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురి కాకుండా జిల్లా ఉన్నతాధికారులు ఏ మేరకు స్పందించి అడ్డుకట్ట వేస్తారో వేచి చూడాల్సిందే.

**ఆక్రమణదారుల నుంచి ప్రభుత్వ భూములను కాపాడాలి :సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.హరిచంద్ర**



రియల్ ఎస్టేట్ వ్యాపారుల చేతి నుంచి ప్రభుత్వ భూములను కాపాడి భూమి లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కుసుమాని హరిచంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గుండాల మండలంలో పలు గ్రామాల్లో ప్రభుత్వ భూములు కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారుల ఆక్రమించుకుని దర్జాగా ప్లాట్లు చేసి అమ్ముకుంటున్నారని, వీటి పట్ల రెవెన్యూ యంత్రాంగం అప్రమత్తంగా ఉండి ప్రభుత్వ భూములకు కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన పేర్కొన్నారు.

**రియల్టర్ల గుప్పిట్లో నుంచి భూములను స్వాధీనం చేసుకోవాలి : బిజెపి మండల పార్టీ అధ్యక్షులు బీరప్ప**



రియల్ ఎస్టేట్ గుప్పెట్ల నుంచి ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకుని నిరు పేదలకు పంచాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు మరాటి బీరప్ప ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని చెరువు శిఖం, కుంట భూముతలతో పాటు దేవాలయ భూములు ఆక్రమణకు గురి కాకుండా రెవెన్యూ అధికారులు అప్ర మత్తంగా ఉండి కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఇల్లు నిర్మించు కోవడానికి ఇళ్ల స్థలాలులేక పేదలు తీవ్ర ఇబ్బందులకు గురవు తున్నారని, ఎంతో విలువైన భూములు మండల కేంద్రంలో కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆక్రమించుకుని వెంచర్లు చేస్తున్నారని, ఈ విషయంలో రెవెన్యూ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ప్రభుత్వ భూములను కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు.

## ముగిసిన చెర్వుగట్టు బ్రహ్మోత్సవాలు

### కోలాటాలతో గ్రామోత్సవంలో పాల్గొన్న భక్తులు

### మంగళహారతులతో స్వాగతం పలికిన గ్రామస్తులు

**నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**

అత్యంత వైభవంగా ఈ జనవరి 28 నుండి ప్రారంభమయిన చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు గురువారం నిర్వహించిన గ్రామోత్సవంతో ముగిసినవి.సాయంత్రం స్వామి అమ్మవార్లను గజవాహనంపై మేళతాళాలతో, డప్పు చప్పుళ్ళతో, శివసతులు, భక్తుల కోలాటాలతో చెర్వుగట్టు, ఎల్లారెడ్డిగూడెం గ్రామాలలో ఊరేగించారు.అనంతరం అమ్మవారు గట్టు క్రింద ఆలయంలో పునః ప్రవేశించారు.బుధవారం సాయంత్రం స్వామి అమ్మవార్లకు పుష్పోత్సవము, ఏకాంత సేవల నిర్వహించారు.కార్యక్రమాలలో చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్ మహేంద్రకుమార్,ఆలయ కార్యనిర్వాహణ అధికారి ఎస్.నవీన్, ఆలయ ప్రధానార్చకులు పి.రామలింగేశ్వర శర్మ ,ఆలయ పర్యవేక్షకులు తిరుపతి రెడ్డి,సీనియర్ అసిస్టెంట్ ఇంద్రసేనా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ రెడ్డి,వెంకటయ్య,శంకర్,వంశీ తదితరులు, అధికారులు,ఆలయ సిబ్బంది, అర్చకులు సతీష్‌శర్మ , సురేశ్ శర్మ,షశిధర్ శర్మ,జగన్ శర్మ,తదితర అర్చకబృందం,స్థానిక సర్పంచ్ మల్ల బాలకృష్ణ,వార్డు సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు.ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు సహకరించిన జిల్లా యంత్రాంగం, ఆలయ సిబ్బంది, అన్ని శాఖల అధికారులకు,అనేక ప్రాంతాలనుండి వచ్చిన భక్తులకు పేరు పేరునా కతజ్ఞతలు తెలుపున్నామని ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎస్.నవీన్ తెలిపారు.





## ప్రతి ఒక్కరూ బాగుపడాలనేదే కేసీఆర్ సంకల్పం

**సూర్యాపేట, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త:**

పెద్దగట్టు లింగమంతుల స్వామి జాతర సందర్భంగా సూర్యాపేట క్యాంపు కార్యాలయం ఆవరణంలో యాదవ సోదరులకు సంప్రదాయ దుస్తులు, బేరీలు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి గురువారం పంపిణీ చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా 150 బేరీలు పంపిణీ చేయాలని అన్నారు. రాష్ట్రంలోని సబ్బంత వర్గాల అభ్యున్నతే సీఎం కేసీఆర్ లక్ష్యం అని, తెలంగాణలో ప్రతీ వర్గం కులం బాగుపడాలనేదే కేసీఆర్ సంకల్పం అన్నారు.

## పటిష్టమైన పోలీస్ బందోబస్తు

**(మొదటి పేజీ తరువాయి..)**

జాతీయ రహదారిపై వాహనాల మళ్లింపు, జాతరకు వచ్చే వాహనాల పార్కింగ్ స్థలాలకు సంబంధించిన రూట్ మ్యాప్‌లను విడుదల చేసారు. ఈ సందర్భంగా ఎస్‌పీ మాట్లాడుతూ 1850 మంది పోలీస్ సిబ్బంది, 500 మంది వాలంటీర్స్‌తో పటిష్టమైన పోలీస్ బందోబస్తు పెద్దగట్టు జాతరకు నిర్వహిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో డీఎస్‌పీలు నాగభూషణం, వెంకటేశ్వరరెడ్డి, రవి, సీఐలు సోమనారాయణ్‌సింగ్, శ్రీనివాస్, నాగార్జున, పీఎన్‌డీ ప్రసాద్, నరసింహ్, గౌరీనాయుడు, ఆర్‌ఐలు శ్రీనివాస్‌రావు, శ్రీనివాస్ నరసింహారాలు, ఎస్ఐ విష్ణుమూర్తి, మధు, సాయిరాం, యాదవేందర్‌రెడ్డి, శ్రీకాంత్, సత్యనారాయణ, రవీందర్, హరికృష్ణ, వీరన్న, జీఎంఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

## సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు న్యాయం చేయాలి

**- ప్రభుత్వవిప్ రేగాకు ఇఫ్టూ ఆధ్వర్యంలో వినతి**

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి2:*

సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని, అసెంబ్లీ సమావేశాల్లో కాంట్రాక్టు కార్మికుల జీవో నెంబర్ 22 గెజిట్ కోసం చర్చించాలని కోరుతూ గురువారం ఇఫ్టూ ఆధ్వర్యంలో ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మంగీలాల్, గురుమూర్తి, రవికుమార్, శంకర్‌నాయక్, ట్రైసన్, వినయ్‌కుమార్, శ్రీనివాస్, శివరామకృష్ణ, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం 1,06,584 క్వింటాళ్ళ కొనుగోలు

**- 9కేంద్రాల ద్వారా రైతుల నుంచి ధాన్యం కొనుగోలు**

**- మణుగూరు పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు**

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి2:*

మండలంలో 9 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుంచి 1,06,584క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేసినట్లు మణుగూరు పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు అన్నారు. ఆయన గురువారం విలేకరులతో మాట్లాడారు. ఖరీఫ్ సీజన్‌లో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలుచేసి తద్వారా 85శాతం మంది రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేశామన్నారు. మిగతా రైతులకు కూడా రెండు, మూడు రోజుల్లో వారి ఖాతాల్లో డబ్బు జమ అవుతాయన్నారు. మండలంలో 1366మంది రైతుల వద్ద నుంచి ధాన్యం సేకరించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో సొసైటీ కార్యదర్శి పి.జ్ఞానదాస్, సిబ్బంది తాజుద్దీన్, రాఘవులు, శివ, సతీష్ పాల్గొన్నారు.

## మహాశివరాత్రి మహోత్సవాల వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి2:*

మణుగూరు పట్టణంలోని శ్రీనీలకంఠేశ్వరస్వామి ఆలయంలో మహాశివరాత్రి మహోత్సవాల వాల్‌పోస్టర్‌ను, కరపత్రాలను గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, ఈవో సుదర్శన్, శ్రీవిద్య విద్యాసంస్థల డైరెక్టర్ బద్దం శ్రీనివాసరెడ్డి, బీఆర్ఎస్‌పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు, బొలిశెట్టి నవీన్, గణేష్, ఆలయకమిటీ సభ్యులు మల్లిడి భాస్కరరావు, ఈరెల్లి అచ్చయ్య, ఇన్స్‌పెక్టర్ బేల్‌సింగ్, అర్చకులు అద్వైత్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.



## లేబర్ కమీషనర్ పేరుతో...
# షాప్ ఓనర్లను బెదిరిస్తూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్టు

నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

గత కొద్ది రోజులుగా పట్టణంలో లేబర్ కమీషనర్, ప్రభుత్వ ఉద్యోగి అని దుకాణాల యజమానులను బెదిరిస్తూ వారి షాప్ లైసెన్సులు రద్దు చేస్తామని బెదిరిస్తూ వారి వద్ద నుండి డబ్బులు వసూలు చేస్తున్న బిల్ల నాగేశ్వరరావును అరెస్టు చేసినట్లు టూ టౌన్ పోలీసులు తెలిపారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వైఎస్ఆర్ కడప జిల్లా కోడూరు మండలం రామచంద్రాపురం గ్రామానికి చెందిన బిల్ల నాగేశ్వరరావు బికాం కోర్సు పూర్తి చేసి తాగుడుకు బానిసై సులభంగా అమాయకులను నమ్మించి డబ్బులు సంపాదించాలని పథకం ప్రకారం ఆర్గానిక్ ఎరువుల ఉద్యోగిలాగా వచ్చి వారి నెంబర్లు తీసుకుని ట్రూ కాలర్‌లో ఆయన పేరు లేబర్ కమీషనర్ నాగేశ్వరరావుగా వచ్చేటట్లు పెట్టుకుని వారిని బెదిరించి డబ్బులు వసూలు చేసేవాడన్నారు. వారిని బూతులు తిడుతూ భయభ్రాంతులకు గురి చేస్తూ డబ్బులు పంపకపోతే షాప్ లైసెన్సులు రద్దు చేస్తామని బెదిరించేవాడన్నారు. నిందితుడిపై గతంలో రెండు కేసులు కూడా ఉన్నట్లు తెలిపారు. బాధితులు జిల్లా లేబర్ కమీషనర్‌కు ఫిర్యాదు చేయగా ఆయన ఆదేశాల మేరకు సహాయ లేబర్ కమీషనర్ మాధవరాజు విచారణ జరిపి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో నిందితుడిని పట్టుకున్నట్లు తెలిపారు. ప్రజలు, వ్యాపారులు నకిలీ వ్యక్తుల పట్ల, బ్యాంకు అధికారులమని కాల్స్ చేసే వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని,న మోసాలకు గురి కావద్దని సూచించారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి
## మరొకరికి తీవ్ర గాయాలు

మునగాల, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరొకరు తీవ్రంగా గాయపడిన సంఘటన మండల పరిధిలోని ఆకుపాములలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కోదాడ నుండి మునగాల వైపుకు వస్తున్న ద్విచక్రవాహనాన్ని ముందుగా వస్తున్న కారు సడెన్ బ్రేక్ వేయడంతో కారు వెనుకగా ఉన్న ద్విచక్రవాహనం అదుపు తప్పి ముందు వాహనాన్ని ఢీకొట్టడంతో మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామానికి చెందిన మామిడి రాములు(46) అక్కడికక్కడే మృతి చెందాడు. ద్విచక్రవాహనంపై ఉన్న వెలిదండ గ్రామానికి చెందిన మరో వ్యక్తి సతీష్ తీవ్రంగా గాయపడ్డాడు. మెరుగైన వైద్య సేవల కోసం హైద్రాబాద్ తరలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కోదాడ వైద్యశాలకు తరలించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ లోకేష్ తెలిపారు.

# ఇందిర అనాధ వృద్ధాశ్రమంలో అన్నదానం

మునగాల, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



మండల పరిధిలోని ముకుందాపురం గ్రామ శివారులో గల ఇందిర అనాధ వృద్ధాశ్రమంలో గురువారం కాపుగల్లు గ్రామానికి చెందిన నల్లూరి లక్ష్మయ్య ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి కుమారులు నల్లూరి రవి ఆశ్రమంలోని అనాధలు, మానసిక వికలాంగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్య క్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వాస్తు నిర్మాణ్ వెంకట నర్సయ్య, వేమూరి సత్యనారాయణలు పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇలా సామాజిక బాధ్యతతో తమ తమ గృహాలలో జరిగే వివిధ కార్య క్రమాలను ఇలా అనాధల మధ్య జరుపుకుని వారి ఆకలిని తీర్చి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిఖిత, నిర్వాహకులు నాగిరెడ్డి విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# డ్రైవర్లు వృత్తిపరమైన నైపుణ్యాలు పెంచుకోవాలి

కోదాడ టౌన్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



డ్రైవర్లు వృత్తిపరమైన నైపుణ్యాలు పెంచుకోవాలని పట్టణ సీఐ శివశంకర్ అన్నారు. గురువారం కోదాడ ఆర్టీసీ డిపోలో అద్దె బస్సు డ్రైవర్లకు నిర్వ హిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. రోజు రోజుకు రోడ్లపై రద్దీ పెరుగుతున్న నేపథ్యంలో ఈ శిక్షణ డ్రైవర్లకు ఎంతగానో దోహద పడుతుందన్నారు. అనంతరం డ్రైవర్లకు రోడ్డు భద్రత, సేఫ్టీ పలు అంశా లపై సూచనలు చేశారు. ఈ నెల 7వ తేదీ వరకు ఈ శిక్షణ నిర్వ హిస్తున్నట్లు తెలిపారు. డ్రైవర్లు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ శ్రీహర్ష, అసిస్టెంట్ మేనేజర్ సైదులు, ఎస్‌డిఐ జిఎంరావు తదితరులు పాల్గొన్నారు.

# చెల్లెలి ఇంటికి వెళ్తూ గుండెపోటుతో అన్న మృతి

నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

చెల్లెలు ఇంటికి బయలుదేరిన ఓ అన్న మార్గమధ్యలో గుండెపోటుతో మృత్యువాత పడ్డాడు. ఈ సంఘటన జిల్లా కేంద్రంలోని ఆర్టీసి బస్టాండ్‌లో గురువారం చోటుచేసుకుంది. ఎస్ఐ ఏమిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం తిప్పర్తి మండలం నూకలవారిగూడెం గ్రామానికి చెందిన నూకల పరమేష్(45) అనారోగ్యంతో బాధపడుతున్నాడు. పెద్దవూర మండలం పెద్దగూడెం గ్రామంలోని తన చెల్లెలి ఇంటికి వెళ్లడానికి తిప్పర్తిలో బస్సు ఎక్కాడు. నల్లగొండ బస్టాండ్‌లో దిగి కుర్చీలో కూర్చున్నాడు. అనారోగ్యంగా ఉండడంతో కొద్దిసేపు అలాగే కూర్చుని ఒక్కసారిగా కుప్పకూలాడు. ఇది గమనించిన ప్రయాణీకులు 108కు ఫోన్ చేశారు. ఆసుపత్రికి తీసుకెళ్లిన వెంటనే వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందాడని ధృవీకరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# కొక్కిరేణిలో కంటి వెలుగు శిబిరం ప్రారంభం

మునగాల, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామపంచాయితీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్య క్రమాన్ని గురువారం ఎంపిపి యలకా బిందు నరేందర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలందరూ కంటి వెలుగు శిబిరానికి విచ్చేసి కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. సంపూర్ణ అంధత్వ నివారణే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ వెంకటేశ్వర్లు, డాక్టర్ రవీందర్, పిహెచ్ఎన్ శారద, సర్పంచ్ కామళ్ల బుచ్చమ్మ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గుత్తా సుఖేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం పట్టణంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో జడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, గుత్తా అమిత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పట్టణంలోని టిఎన్‌జీవోస్ భవన్‌లో గ్రూప్-4, ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులకు ఫ్రీ కోచింగ్ సెంటర్‌ను అమిత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా అమిత్‌రెడ్డి మాట్లాడుతూ సుఖేందర్‌రెడ్డి కుమారుడిగా పుట్టడం చాలా అదృష్ట౦గా భావిస్తున్నానని తెలిపారు. తన చిన్ననతనం నుండి నిత్యం ఆయన ప్రజల కోసం పడే తపన, జిల్లా అభివృద్ధి కోస ం ఆయన చేసే కృషిని చూస్తూ పెరిగానన్నారు. ఆయన నేటి యువతకు ఆదర్శప్రాయులని తెలిపారు. సమయాన్ని వృథా చేయకుండా ఎలా సద్వినియోగం చేసుకోవాలో గుత్తా సుఖేందర్‌రెడ్డిని చూసి నేర్చుకోవాలని తెలిపారు. కోచింగ్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకుని అత్యధిక సంఖ్యలో అభ్యర్థులు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీ ఫ్లోర్ లీడర్ పాశం రాంరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, వార్డు కౌన్సిలర్ కవిత దయాకర్, మున్సిపల్ కౌన్సిలర్లు ప్రదీప్‌నాయక్, ఎడ్ల శ్రీనివాస్, శ్రావణ్‌కుమార్, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మా కంపెనీ నిర్మాణ పనులు నిలిపివేయాలని ధర్నా

మునుగోడు, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

మండలంలోని కిష్టాపురం రెవిన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 356, 357/1లో సన్‌లైట్ యాక్టివ్ డ్రగ్ ఇంగ్రిడియెంట్స్ రసాయన కంపెనీ నిర్మాణాన్ని నిలిపివేయాలని గత నెల రోజుల క్రితం మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు చేసిన ఆందోళన ఫలితంగా నిర్మాణ పనులను నిలిపివేసిన విషయం తెలిసిందే. కాగా ఇటీవల మరలా కంపెనీ నిర్మాణ పనులను ప్రారంభించడాన్ని నిరసిస్తూ గురువారం మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిల ఆధ్వర్యంలో ఆయా గ్రామాల ప్రజలు కంపెనీ నిర్మాణ పనులను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేపట్టారు. ఫార్మా కంపెనీ నిర్మాణానికి అనుమతులున్నా ప్రజా సంక్షేమం దృష్ట్యా నిర్మాణ పనులను నిలిపివేయాలన్నారు. ఈ సందర్భంగా ఎంపిపి కర్నాటి స్వామి యాదవ్ మాట్లాడుతూ ఈ విషయాన్ని మంత్రి జగదీష్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్యను ప్రభుత్వానికి విన్నవించి శాశ్వతంగా ఫార్మా కంపెనీ నిర్మాణ పనులు నిలిపివేసేందుకు కృషి చేస్తానని మండల ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఇంజనీరింగ్ ఫోరం రిపేర్ అధికారి శ్యాంప్రసాద్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు భీమనపల్లి సైదులు, బొజ్జ శ్రీను, పోలగోని సైదులు, బొడ్డు నాగరాజు, శరత్‌బాబు, కిష్టయ్య, సత్యనారాయణ, బాల్‌రాజ్, రవీందర్, జాల వెంకన్న, సైదులు, జాజుల అంజయ్య, నాయకులు దాడి శ్రీనివాస్‌రెడ్డి, భవనం శ్రీనివాస్‌రెడ్డి, బూడిద లింగయ్య, ఆయా గ్రామాల ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులు, యువకులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దేవాలయ నిర్మాణానికి ఆర్థిక విరాళం

మునగాల, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర హనుమాన్ దేవాలయ నిర్మాణానికి గాను స్థల సేకరణలో భాగంగా 54 గజాల స్థలం కొనుగోలుకు గాను బండా అమరేందర్‌రెడ్డి, కవిత దంపతులు గురువారం రూ. 2,05,200లను ఆలయ కమిటీకి అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు మాట్లాడుతూ దేవాలయ నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చి సహకరించాలన్నారు. ఆలయ నిర్మాణానికి దాతల సహకారం అభినంద నీయమన్నారు. ఈ కార్యక్రమంలో నల్లపాటి శ్రీనివాస్, కాసర్ల కోటేశ్వరరావు, నారాయణరెడ్డి, బాణాల వసంత వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కరపత్రాల ఆవిష్కరణ

నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

ఈ నెల 10వ తేదీన సమాచార హక్కు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో జరగనున్న రాష్ట్ర స్థాయి కార్యవర్గ సమావేశాల కరపత్రాలను గురువారం జిల్లా ఎస్పీ కె. అపూర్వారావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సమాచార హక్కు పరిరక్షణ సమితి జాతీయ చైర్మన్ డాక్టర్ బొమ్మర బోయిన కేశవులు మాట్లాడుతూ తెలంగాణలోని 33 జిల్లాల కార్యవర్గ సభ్యులు, మండల కార్యవర్గ సభ్యులు, గ్రామాల కార్యవర్గ సభ్యు లు, కార్యకర్తలు, విద్యావంతులు సదస్సులో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జలసాధన సమితి వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు దుశ్చర్ల సత్యనారాయణ, తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ బండమీది అంజయ్య, కత్తి భాస్కర్‌రెడ్డి, జిల్లా మహిళా కన్వీనర్ సదాలక్ష్మి, కోకన్వీనర్ దుబ్బ కొండమ్మ, జనుగు జ్యోతిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఒరుగంటి స్వామి, రాపర్తి మల్లేష్, ప్రభాకర్‌రెడ్డి, శివకుమార్, చేపూరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# నోట్‌బుక్స్, పెన్నుల పంపిణీ

కనగల్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

నర్సింగ్ మధు పుట్టిన రోజు సందర్భంగా గురువారం స్థానిక శాఖా గ్రంథాలయానికి జనమైత్రి ఫౌండేషన్ జిల్లా ఉపాధ్యక్షురాలు కంబాల శివలీల ఆధ్వర్యంలో ఉద్యోగార్థులు, పాఠకులకు నోట్‌బుక్స్, పెన్నులు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిణి కుసుమశ్రీ, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ బచ్చగోని కిరణ్, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలి : యూత్ కాంగ్రెస్

<u>ఆలేరుటౌన్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:</u>



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన నిరుద్యోగ బృతి హామీని నెరవేర్చాలని యూత్ కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. అనంతరం ఆర్ఐ నరేందర్‌చారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో తెలంగాణ యువతకు నిరుద్యోగ బృతి 3016 ఇస్తామని ఇచ్చిన హామీని నిలెబెట్టుకోవాలని అని జరుగబోయే అసెంబ్లీ సమావేశాలలో బిల్‌పాస్ చేయాలని సమావేశాల్లో ప్రకటన చేయకుంటే రానున్న రోజుల్లో యూత్ కాంగ్రెస్ తరపున పెద్దఎత్తున ప్రజా ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు కలకుంట్ల లోకేష్, మైనారిటీ జిల్లా కార్యదర్శి మాకసూద్, టౌన్ వైస్ ప్రెసిడెంట్ బాస్కర్, ప్రధాన కార్యదర్శి మాకసూద్, టౌన్ వైస్ ప్రెసిడెంట్ కాసుల బాస్కర్, ప్రధాన కార్యదర్శి వెళ్ల నవీన్, సాయిగూడెం యూత్ అద్యక్షులు బీమాగానిసాయి, 12వ వార్డు యూత్ అద్యక్షులు జెల్లీ నాగరాజు, వైస్ ప్రెసిడెంట్ సంగి అనిల్, హరిబాబు, ప్రవీణ్, జావీద్, యాకుబ్, ఎండీ బాబా తదితరులు పాల్గొన్నారు.

## మత్స్య సంఘాల నిర్వహణ సదస్సుకు హాజరైన మాత్స్య కారులు

<u>పెన్‌పహాడ్, పిబ్రవరి 2, ప్రభాతవార్త:</u>



మత్స్యశాఖ ఆద్వర్యంలో హైదరాబాద్ రాజేంద్రనగర్ లోని ఇన్స్యుట్ ఆఫ్ కోపరేట్ మానేజ్‌మెంట్ వద్ద మత్స్య సంఘాల నిర్వహణ పై రెండు రోజుల అవగాహన సదస్సుకు మండల పరిధిలోని అనాజీపురం మత్స్య సొసైటి నుండి మత్స్య కారులు బుధవారం, గురువారం హాజరయ్యారు. ఈసందర్భంగా అనాజీపురం మాత్స్య సొసైటి డైరెక్టర్ దాసరి మట్టయ్య మాట్లాడుతూ మత్స్య కారుల జీవనోపాది మెరుపరిచేందుకు ఈ అవగాహన సదస్సు ఉపయోగిపడుతుందని అన్నారు. సదస్సుకు హాజరై శిక్షణ పొందిన మత్స్య కారులకు ప్రబుత్వం నుండి సర్టిఫికేట్‌లు అందజేసినట్లు తెలిపారు. హాజరైన వారిలో గుండు సైదులు, ఇండ్ల సురేష్, యాదగిరి, జానీ షరీప్, ఉపేందర్, ఈదుల సైదులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

<u>ఆలేరుటౌన్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:</u>



ఆలేరు నగర పురపాలక సంఘం 10వ వార్డుకు చెందిన ముక్కిడి శ్రీను ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకుని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి దంపతులు ఆలేరు బీఆర్ఎస్ నాయకులు సహకారంతో మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ కందుల శ్రీకాంత్, వార్డు అద్యక్షులు కోనపురం నాగరాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి పత్తి వెంకటేశ్, మాధవ్ ముదిగొండ శ్రీకాంత్ దడిగే రమేస్, బింగి గణేష్, ఎండి ఫయాజ్, ఎండి జమాల్, బాను, బాగ్య తదితరులు పాల్గొన్నారు.

## 10వ వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సీసీ రోడ్లలను నిర్మించాలి: ఆంజనేయులు

<u>ఆలేరుటౌన్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:</u>



ఆలేరు మున్సిపాలిటిలో అభివృద్ధి కుంటుపడిందని బీజేపీ పట్టణ దళిత మోర్చా అధ్యక్షులు పస్తం ఆంజనేయులు అన్నారు. గురువారం బీజేపీ పట్టణ కమిటీ ఆద్వర్యంలో నాయకులు పదో వార్డును సందర్శించి అనంతరం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మేజర్ గ్రామపంచాయితీ నుండి మున్సిపాలిటిగా మారింది తప్ప అభివృద్ధికి నోచులేదని అని ముఖ్యంగా వార్డులో అధ్వానమైన డ్రైనేజీ వ్యవస్థ ఉందని ఎమ్మెల్యే స్థానిక మున్సిపాలిటి వారు స్పందించి వార్డులో ఉన్న సమస్యలు పరిష్కరించాలని లేనియెడల ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అద్యక్షులు బడుగు బహంగీర్, బందెల సుభాస్, తోట వెంకటయ్య, మల్‌రెడ్డి నరసింహారెడ్డి, వడ్డేమాన్ కిషన్, పత్తి రాములు, పేరపు ఆనంద్, అయిలి సందీప్, ఎస్సార్ హరికృష్ణ, పాశం జంపయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్నేహతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

<u>నూతనకల్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:</u>



మండల కేంద్రానికి చెందిన సమ్మెటి ఉప్పలయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా 1999/ 2000 విద్యా సంవత్సరంలో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసించిన సమ్మెటి ఉప్పలయ్య స్నేహితులు గురువారం 32 వేల రూపాయలు వారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఉప్పలయ్య చిన్ననాటి స్నేహితుడు గుంటూరు జాయింట్ కలెక్టర్‌గా నిదులు నిర్వహిస్తున్న చామకూరి శ్రీదర్ మాట్లా డుతూ చిన్న వయసులోనే స్నేహితుని కోల్పోవడం బాదకరమని, వారి కుటుంబానికి మా తరపున ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అంది స్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బొడ్డుపల్లి ముత్తయ్య, మహేశ్వరం మాణిక్యం, షాహినా, సుల్తానా, పొన్నం మురళి, పిట్టల సుధాకర్, భవాని, అశోక్, రవి, ఈదయ్య, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## వరి సాగులో రైతులు అధిక దిగుబడి సాధించాలి

<u>తుంగతుర్తి, పిబ్రవరి 2, ప్రభాతవార్త:</u>



రైతులు వరి సాగులో మెలకువలు తెలుసుకుని అధిక దిగుబడి సాధించాలని ఉమ్మడి జిల్లా డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు. గురువారం మండల కేంద్రంలో కోర్ కార్బన్ ఎక్సోల్యూషన్స్ ప్రైవేట్ లిమి టెడ్ హైదరబాద్, స్వామి వివేకానంద గ్రామీణ అభివృద్ధి సంస్థ నల్గొండ వారి నేతృత్వంలో రైతులకు తడిపొడి పద్దతిలో వరి సాగు గురించి నిర్వ హించిన అవగాహన సదస్సులో పాల్గొని ప్రసంగించారు. మండలంలోని వరి పంట సాగు చేసే రైతులందరూ తడిపొడి విధానంలో సాగు చేసే వరి పంట అధిక దిగుబడి పెరిగి ఎరువుల ఖర్చు తగ్గుతుందని తెలియజేశారు. ఈ మేరకు రైతులు అధిక దిగుబడి సాదించేందుకు చేయవలసిన పనులపై రైతులకు అవగాహన కల్పించారు. వరి నాటు వేసిన రెండు వారాల తర్వాత ఈ తడిపొడి పద్దతి అవలంబించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చెరుకు సుజనా పరమేష్, సీసీఎక్స్ మేనేజర్ జాసన్ అలీ, నియోజకవర్గ ఇన్చార్జ్ ఇన్చార్జులు గుండగాని సూర్య ప్రకాష్, బాషబోయిన వెంకన్న, రైతులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమాన్ని పరిశీలించిన జడ్పీసీఈఓ

<u>నూతనకల్, పిబ్రవరి 2,ప్రభాతవార్త:</u>



మండల కేంద్రంలోని జిల్లా పరిసత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని జడ్పీసీఈఓ సురేష్‌కుమార్ గురువారం ఆకస్మి కంగా తనికీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిక కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కంటి పరీక్షలకు వచ్చిన ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాదికారి ఆశ్రీత మాణిక్యమ్మ, తారమ్మ, రాంబాబు, జ్యోతి రాజేశ్వరి, రేణుక, తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వతహగ ఎదగాలి

<u>పెన్‌పహాడ్, పిబ్రవరి 2, ప్రభాతవార్త:</u>



చిన్న వ్యాపారాలతో యువత స్వతహాగా దిన దిన అభివృద్ధి చెందాలని జెడ్‌పీటీసీ మామిడి అనిత అంజయ్య అన్నారు. గురువారం మండల పరిధిలోని అనంతారం క్రాస్ రోడ్డు వద్ద వైనతేయా రెస్టరెంట్ ఎదుట అనంతారం గ్రామానికి చెందిన మామిడి జానయ్య ఏర్పాటు చేసుకున్న టి స్టాల్, పాన్ షాప్‌లను ఆమె ప్రారంభించి మాట్లాడారు. నాణ్యత ప్రమాణాలు పాటించి స్వచ్ఛమైన పాలతో రుచికరమైన టిని అందించి ప్రజల అభిమానం పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, రైతుబందు సమితి మండల అద్యక్షులు పొదిలా నాగార్జున, కట్ల నాగార్జున, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు దంతాల వెంకటేశ్వర్లు, గొర్ల అంజయ్య, పొంతటి మల్లారెడ్డి, సామ సత్తిరెడ్డి, షాక్ షఫీ తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

<u>తుంగతుర్తి, పిబ్రవరి 2, ప్రభాతవార్త:</u>

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటి వెలుగు 2 కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ గుండగాని కవిత రాములుగౌడ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని గొట్టిపర్తి గ్రామంలో ఏర్పాటుచేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లా డారు. ఈ మేరకు రాష్ట్రంలోని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా కంటి అద్దాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మాజీ ఎంపీపీ తాటికొండ సీతయ్య, సర్పంచ్ చందా వెంకన్న, ఎంపీటీసీ కేతిరెడ్డి, లతా విజయ్‌కుమార్‌రెడ్డి, మండల వైద్యాదికారి డాక్టర్ నాగునాయక్, హెచ్‌ఈఓ సముద్రాల సూరి, హెల్త్ అసిస్టెంట్లు గాజుల సోమయ్య, యాదగిరి, చారి ఉపసర్పంచ్ హరిబాబు, పంచాయితీ కార్యదర్శి నజీర్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పిల్లల బంగారు భవిష్యత్తుకు మైనార్టీ గురుకులాల్లో చేర్పించండి

## -మైనార్టీ డెవలప్మెంట్ కమంటీ మెంబర్ షానూర్

రాజాపేట ప్రభాతవార్త:



ముస్లిం బాల బాలికల ఉజ్వల భవిష్యత్తు కోసం కార్పొరేట్ స్థాయిలో విద్యను అందిస్తున్న తెలంగాణ మైనార్టీ గురుకులాలలో చేర్పించి వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా మైనార్టీ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు మొహమ్మద్ షానూర్ కోరారు. యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండల కేంద్రంలో గురువారం మైనార్టీ తల్లిదండ్రులను కలసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీ గురుకుల పాఠశాలలో కల్పిస్తున్న వసుతుల, విద్యా విధానం, సౌకర్యాలు సంబంధించి నటువంటి గురించి వివరించారు. ఈ సందర్భంగా షానూర్ మాట్లాడుతూ.. మైనార్టీ గురుకులాల్లో పేద ముస్లింలకు కార్పొరేట్ స్థాయిలో ఆధునిక హంగుల వసతులతో కూడిన సౌకర్యాలను కల్పిస్తూ ప్రతి సంవత్సరం ఒక విద్యార్థికి సుమారు రూ.లక్షఇరవై వేలు ప్రభుత్వం ఖర్చు చేస్తుందని తెలిపారు. ప్రతి ముస్లిం విద్యార్థిని మైనార్టీ గురుకులంలో విద్యను అభ్యసించే విధంగా తల్లిదండ్రులు చొరవ తీసుకోవాలని మైనార్టీ గురుకులాల్లో బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లాలోని మూడు పాఠశాలలో భువనగిరి, చౌటుప్పల్, ఆలేరులో అడ్మిషన్లు పొందేందుకు ఈనెల 15వ తారీకు వరకు ఆన్లైన్ చేసుకుని అడ్మిషన్ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మైనార్టీ సేవా సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మొహమ్మద్ యూసుఫ్, మహమ్మద్ జానీ, మహమ్మద్ మెహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 13న జాతీయ రహదారి దిగ్బంధనం

నకిరేకల్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



నల్గొండ జిల్లా నకిరేకల్ పట్టణంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్రస్థాయి సమావేశం నిర్వహించారు. షెడ్యూల్ కులాల వర్గీకరణ విషయంలో కేంద్ర ప్రభుత్వం తీవ్రమైన నిర్లక్ష్యం వహిస్తుందని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఫిబ్రవరి 13న హైదరాబాద్ విజయవాడ రహదారి దిగ్బంధానికి పిలుపునిస్తున్నామని ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ తెలిపారు. రహదారి దిగ్బంధాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. 29 సంవత్సరాలుగా బీజేపీ పార్టీ ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా మాట్లాడుతూ నేడు సంపూర్ణ మెజార్టీతో అధికారంలోకి వచ్చిన తర్వాత కాలయాపన చేస్తుందని ఆయన విమర్శించారు. వర్గీకరణకు అనుకూలమని బిజెపి నాయకుల మాటలు కోటలు దాటాయి కానీ వర్గీకరణ చేయకుండా మాదిగ జాతిని మోసం చేస్తున్నాయని తెలిపారు. షెడ్యూల్ కులాల వర్గీకరణకు అనుకూలంగా 1996లో ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన తిరుపతి సభలో బిజెపి పార్టీ తీర్మానం చేసి మేనిఫెస్టోలో పెట్టుకున్నారన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని బిజెపి నాయకులు ఉపన్యాసాలు చేశారు. యూపీఏ ప్రభుత్వానికి లేఖలు కూడా రాసారని తెలిపారు.

# ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు వహించాలి

దేవరకొండ, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త:



ఆర్టీసీలో పనిచేసే అద్దె బస్సు డ్రైవర్లు తమ విధి నిర్వహణలో ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు వహించాలని ఆర్టీసీ డిపో మేనేజర్ రాజీవ్ ప్రేమ్ కుమార్ సూచించారు. గురువారం పట్టణంలో ఆర్టీసీ డిపోలో ఏర్పాటు చేసిన అద్దె బస్సు డ్రైవర్ల ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అద్దె బస్సు డ్రైవర్లు డ్రైవింగ్‌లో సంస్థ నిబంధనల మేరకు బస్సులు నడపాలని, ప్రయాణికుల పట్ల మార్యదపూర్వకంగా నడుచుకుంటూ సురక్షిత డ్రైవింగ్ చేస్తూ మెరుగైన సేవలు అందించాలని పేర్కొన్నారు. సెల్‌పోన్ ఉపయోగిస్తు డ్రైవింగ్ చేయవద్దని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ నెల 7 వరకు జరిగే శిక్షణ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ బారతిబాయి, ఉద్యోగులు, అద్దె బస్సు డ్రైవర్లు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారు

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



సర్పంచ్‌గా గ్రామాభివృద్ధికి గ్రామాభివద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని, మరిన్ని అభివద్ధి కార్యక్రమాలను చేపట్టాలని నికరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు. గురువారం మండలంలోని చెర్వుగట్టు గ్రామ సర్పంచ్ మల్గ బాలకృష్ణ పుట్టిన రోజు సందర్భంగా ఆయన క్యాంపు కార్యాలయంలో జడ్పీ చైర్మన్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లి కార్జున్‌రెడ్డి, ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డిలతో కలిసి కేకట్ చేయించి శుభా కాంక్షలు తెలిపారు. చిన్న వయసులోనే ప్రజాసేవకు అంకితమయిన బాలకృష్ణ ఉన్నత హోదాలను చేపట్టాలని, పార్టీ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి కృషి చేసేవారిని పార్టీ , ప్రజలు ఎల్లప్పుడు గుర్తిస్తారని ఆయన అన్నారు.

# ఆర్టీసి సేవలను సద్వినియోగం చేసుకోవాలి

## నల్లగొండ ఆర్ఎం ఎస్.శ్రీదేవి

నకిరేకల్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



ఆర్టీసి సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని నల్లగొండ రీజియన్ మేనేజర్ శ్రీమతి ఎస్.శ్రీదేవి పేర్కొన్నారు. గురువారం ఆమె నకిరేకల్ సెంటర్ బస్ స్టాప్ నందు బస్ పాస్ కౌంటర్ ను ప్రారంబించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రయాణికులకు క్షేమంగా, సురక్షితంగా, సౌకర్యంగా తమ గమ్యస్థానాలకు చేర్చుటకు టిఎస్ఆర్టీసి ముందంజలో ఉందన్నారు. ఎంఎస్‌టి టికెట్‌తో 20రోజుల డబ్బులు చెల్లించి నెల మొత్తం ప్రయాణించ వచ్చన్నారు. వికలాంగులకు 50% రాయితీ. విద్యార్థులకు రాయితీ పాసులు కల్పిస్తుందన్నారు. బస్ పాస్ కౌంటర్ ప్రతిరోజు ఉదయం 6గంటలకు నుంచి పది గంటలకు వరకు సాయంత్రం నాలుగు గంటల నుంచి సాయంత్రం 7గంటల వరకు తెరిచి ఉంచునన్నారు. ఈకార్యక్రమంలో నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, సూర్యాపేట డిఎం బి.సురేందర్, కంట్రోలర్ ఎం.ఏ.మన్నాన్, నగేష్, రాధాకృష్ణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో సాయం

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం రఘునాథపురం గ్రామంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల ఐలయ్య సహకారంతో 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రంమలో స్థానిక ఎంపీటీసీ బుడిగే రేణుక, పెంటయ్య గౌడ్, బింగి రమేష్, బల్ల యాదేశ్, కటకం గణేష్, గోలి ఉదయ్‌కిరణ్, బొంత కనకరాజు, కలకుంట్ల వెంకటేష్, చల్లురు కోటయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐలయ్యకి కృతజ్ఞతుల తెలిపారు. రాజాపేట మండలం దూదివెంకటపూర్ గ్రామానికి చెందిన ఎర్రోళ్ల ప్రశాంత్ ఇటీవల మరణించగా కుటుంబానికి టీపీసీసీ సభ్యులు ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల అయిలయ్య సౌజన్యంతో 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఎర్రోళ్ల స్వరూప బాబు, సీనియర్ నాయకులు ఎర్రోళ్ల చుక్క శంకర్, అంజయ్య, మత్తయ్య, మహేందర్, యూత్ కాంగ్రెస్ నాయకులు నడిమింటి నరేష్, శివకుమార్, కనికేష్, ఉపేందర్, రాజు, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మ దేవాలయం వార్షికోత్సవానికి ఆహ్వాన పత్రిక అందజేత

రాజాపేట ప్రభాతవార్త:



యాదాద్రి భువనగిరి జిల్ల కాచారం రేణుకా ఎల్లమ్మ దేవాలయం వార్షికోత్సవ ఆహ్వాన పత్రికను బుధవారం రాజపేట పట్టణ కేంద్రంలో రాజాపేట మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పల రమేష్‌గుప్తాకు రేణుక ఎల్లమ్మ దేవాలయం వ్యవస్థాపక అధ్యక్షుడు భక్తి రత్న అవార్డు గ్రహితీ వంగపల్లి అంజయ్య స్వామి అందజేశారు. ఈ సందర్భంగా వంగపల్లి అంజయ్య స్వామి మాట్లాడుతూ.. ఈనెల 13న రేణుకా ఎల్లమ్మ దేవాలయం వార్షికోత్సవ వేడుకలను ఆహ్వాన ప్రతికను రాజాపేట మండల ఆర్యవైశ అధ్యక్షులు ఉప్పల రమేష్‌కు అందజేసి అనంతరం రాజాపేట మండల ఆర్యవైశ్య నాయకులు ఆహ్వాన పత్రిక అందజేశారు.

# డిఆర్‌డిఓ పిడి సందర్శన

కట్టంగూర్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖ ప్రాజెక్టు అధికారి కాళిందిని గురువారం మండలంలోని అయిటిపాములలోని ఎఫ్‌పిఓను సందర్శించారు. ఈసందర్భంగా పుట్టగొడుగుల పెంపకంపై శిక్షణను పూర్తిచేసుకున్న మహిళలకు ఆమె సర్టిఫికెట్లను అందజేశారు. అనంతరం నూతనంగా ఏర్పాటుచేసిన నర్సరీని ప్రారంభించి పరిశీలించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నంద్యాల నరిసింహారెడ్డి, ఎఫ్‌పిఓ అధ్యక్షురాలు చౌగోని సైదమ్మ. మండల వ్యవసాయాధికారి ఎస్.శ్రీనివాస్, కొండ మట్టయ్యగౌడ్, కారింగుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు శిబిరంలో పాల్గొన్న ఆలయ ఉద్యోగులు

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:

యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయ ఉద్యోగులు అధికారులు సిబ్బంది అందరూ గురువారం కంటి వెలుగు శిబిరంలో పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు. రెండవ వ్రతం వంటపంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరంలో పాల్గొన్న డిఈఓ దోర్బల భాస్కరశర్మ పాల్గొన్నారు.



# జర్నలిస్టు యాదగిరిపై దాడి చేసిన దోషులను కఠినంగా శిక్షించాలి

## -పోలీసులకు ఫిర్యాదు చేసిన జర్నలిస్టులు

*గుండాల ప్రభాతవార్త:*

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు రిపోర్టర్ అవిశెట్టి యాదగిరిపై దాడి చేయించిన మోత్కూరు మున్సిపల్ చైర్మన్ భర్తపై దాడి చేసిన అనుచరులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, గుండాల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో పాత్రికేయులు ధర్నా ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ.. మున్సిపల్ చైర్మన్ తనపై వార్త రాశాడన్న నెపంతో మోత్కూరు రిపోర్టర్ యాదగరిరిపై దాడి చేయడం హేయమైన చర్యన అని, ఈ దాడిని తీవ్రగా ఖండిస్తున్నామని అన్నారు. మున్సిపల్ చైర్మన్ భర్త అనుచరులు విలేకరి ఇంటి మీదకు వచ్చి దాడి చేయడం అమానుషమని, విలేకరిపై దాడి చేసి ఆయన భార్య, తల్లి పట్ల అనుచితంగా ప్రవర్తించడం హేయమైన చర్య అని, విలేఖరులు ఆవేదన వ్యకతం చేశారు. దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గుండాల ప్రెస్ క్లబ్ పక్షాన జర్నలిస్టులు డిమాండ్ చేస్తున్నామన్నారు. రాష్ట్ర, కేంద్రంలో ఈ విషయంపై జర్నలిస్టులు ఆధ్వర్యంలో పోలీసు ఉన్నతాధికారులకు చరవాణి ద్వారా ఫిర్యాదు చేయడం జరిగిందని, ఇదే విషయంపై దోషులపై చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీసులకు జర్నలిస్టులు ఫిర్యాదు చేశారు. అంతకుముందు మండల కేంద్రంలో రాస్తారోకలు నిర్వహించారు. దోషులను అరెస్ట్ చేయకపోతే ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులను ప్రతినిధులు పురుగుల మల్లేశం, మలిపెద్ది ప్రభాకర్‌రెడ్డి, ఆవుల సురేందర్, అట్టా మల్లారెడ్డి, సిరిపురం దశరథ, ఇర్ఫాన్, బొమ్మగాని రాజు, పొన్నగని యాదగిరి, బజ్జూరి నాగరాజు, గోపాల్‌దాస్ స్వామి, పొన్నగని యాదగిరి, పందుల నరేష్, పులి నరసయ్య, ఎండి ఉస్మాన్, రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసిన కేంద్ర బడ్జెట్

*మోత్కూరు, ప్రభాతవార్త :*




పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌లో వ్యవసాయ రంగంకు భారీ నిధుల కోత విధించడం రైతాంగాన్ని తీవ్ర నిరాశకు గురి చేసిందని యాదాద్రి భువనగిరి జిల్లా రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజుగౌడ్ అన్నారు. గురువారం ముషిపట్ల గ్రామంలో రైతు సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ .. 2023 -24 కేంద్ర బడ్జెట్‌లో గత సంవత్సరం బడ్జెట్ కంటే రూ.5లక్షల కోట్లు కోత విధించిందని స్వామినాద్ కమిషన్ సిఫార్సుల మేరకు పంటలకు మద్దతు ధర ప్రకటించి చట్ట బద్ధత కల్పించకుండా రైతాంగాన్ని నిర్వీర్యం చేసిందని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షుడు పాటి శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శి దడిబెల్లి ప్రభాకర్, రైతు సంఘం సీనియర్ నాయకులు పైళ్ళ రామిరెడ్డి, పైళ్ళ పాపిరెడ్డి, పైళ్ళ వరమ్మ, రేసు అండాలు, పైళ్ల సరిత, ముప్ప లింగారెడ్డి, అల్లూరి నర్సిరెడ్డి, ఎలిమినేటి సరిత, ఏపూరి కృష్ణయ్య, ముత్యంరడెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పాత్రికేయుడిపై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

*మోత్కూరు, ప్రభాతవార్త :*



మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని నవతెలంగాణ పాత్రికేయుడు మున్సిపల్ చైర్మన్ భర్త తీపిరెడ్డి మేఘారెడ్డిపై రాసిన కథనానికి బుధవారం తన అనుచరులు అవిశెట్టి యాదగిరిపై దాడి చేయడాన్ని మోత్కూరు ప్రెస క్లబ్ తీవ్రంగా ఖండించింది. అనంతరం స్థానిక తహసిల్దార్ షేక్.అహ్మద్‌కు వినతిపత్రం అందజేస్తూ దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. పత్రిక రంగంలో రాసిన వార్తలకు ఖండనలు ఉండాలి తప్ప ఇంటిపై దాడి చేసి తల్లి, భర్తపై, పాత్రికేయుడిపై దాడి చేసి గాయపరచడం అమానుషమని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా స్థానిక ఎస్సై జానకిరాంరెడ్డి పై స్థాయి పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని మోత్కూరు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో బాధితుడు అవిశెట్టి యాదగిరి, ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ప్రదీప్‌శర్మ,కే. వెంకట్, కే.విష్ణు, ఎం.డీ.ఇర్ఫాన్, రమేష్, ఒడిగె శ్రీహరి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రబడ్జెట్‌లో బీసీలకు మొండి చెయ్యి

*మోత్కూరు, ప్రభాతవార్త :*



కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో బీసీ వ్యతిరేక వైఖరి మరోసారి ప్రదర్శించిందని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాసగౌడ్ అన్నారు. గురువారం మోత్కూరులో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ... ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన రూ.45 లక్షల కోట్ల బడ్జెట్‌లో బీసీలకు కేవలం రూ.2000ల కోట్లు నామమాత్రమే కేటాయించి దేశంలోని 70 కోట్ల మంది బీసీలకు కేంద్ర ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందని ఆయన ఆరోపించారు. 74 సంవత్సరాలుగా బీసీలకు బడ్జెట్‌లో అన్యాయం జరుగుతూనే ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 6వేల బీసీ కులాలను ఆదుకునేలా లక్ష కోట్ల బడ్జెట్‌లు బీసీలకు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకులు నిమ్మల శ్రీనివాస్‌యాదవ్, అవిశెట్టి కిరణ్, బన్ని, అనిల్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్‌పై దాడికి విచారణకు ఆదేశించిన డిజిపి సీపీ

*మోత్కూరు ప్రభాతవార్త:*

మోత్కూర్ మున్సిపల్ చైర్మన్ భర్త తీపిరెడ్డి మెగారెడ్డి తన అనుచరులతో పత్రిక విలేఖరి అవిశెట్టి యాదగిరిపై దాడి చేసిన ఘటనలో గురువారం జిల్లా రాష్ట్ర టీయూడబ్ల్యూజే 143 యూనియన్ నాయకులు డిజిపి అంజన్ కుమార్ రాచకొండ కమిషనర్ ఫిర్యాదు చేయగా గురువారం రాత్రి రామన్నపేట సిఐ మోతీరాం మోత్కూర్ పోలీస్ స్టేసన్ను సందర్శించి ఫిర్యాదారుడు అవిశెట్టి యాదగిరిని దాడి చేసిన ఘటనపై పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రభాతవార్తతో మాట్లాడుతూ.. చట్టం ఎవరిని ఉపేక్షించదని, ఎవరి ప్రలోభాలకు తలవ వద్దని దాడి చేసిన నింధితులను గుర్తించి కేసు నమోదు చేస్తామిన తెలిపారు. ప్రజాస్వామ్యంలో పాత్రికేయులపై దాడి చేసిన వారిని ఉపేక్షించమని, దాడి చేసి బెదిరించిన వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. వీరి వెంట మోత్కూర్ ఎస్ఐ జానకిరామ్ రెడ్డి ఉన్నారు.

# గ్రామ దేవతల ఆలయాల కలాపకర్షణ నిర్వహిస్తున్న దృశ్యం

## గ్రామ దేవతల కళాపకర్షణ

*నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త*



నార్కట్‌పల్లి గ్రామంలో ఐదు గ్రామదేవతల ఆలయాల పునరుద్ధరణ కార్యక్రమంలో భాగంగా గురువరాం బ్రహ్మశ్రీ శతాధిక ప్రతిష్ఠాచార్యులు బేతోజు సత్యనారాయణ శాస్త్రి సిద్ధాంతి ఆధ్వర్యంలో" గ్రామ దేవతల కళా పకర్షణ" (తొలగింపు) పూజాది కార్యక్రమాలను ఆలయ నిర్మాణ కమిటి సభ్యులు,గ్రామస్థుల సమక్షంలో నిర్వహించారు.కార్యక్రమంలో కమిటి సభ్యులు ఐతరాజు యాదయ్య, పుల్లెంల అచ్చాలు, రాధారపు భిక్షపతి, సట్టు సత్తయ్య, పుల్లెంల లింగయ్య, మిరియాల రాములు, లింగాల రాములు, బొక్క భూపాల్ రెడ్డి, సామ కొండల్ రెడ్డి, గోదాల వెంకట్ రెడ్డి, బోయపల్లి శ్రీనివాస్, కొప్పు యాదయ్య, జనిగ భిక్షం, నడింపల్లి చొక్కయ్య, బండారు భిక్షపతి, కొప్పు శ్రవణ్, ప్రజ్ఞాపురం శ్రీనివాస్, చెన్నారపు సత్తయ్య, ప్రజ్ఞాపురం విజయసింహ, ముంత సత్తమ్మ, చొల్లేటి శ్రీనివాస్‌చారి, పగిడి మర్రి శ్రీశైల చారి, ఇడుకుళ్ళ భిక్షమయ్య, రాధారపు యాదగిరి, పోతుగంటి యాదయ్య, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్ధులకు స్కూల్ బ్యాగులను అందజేస్తున్న సర్పంచ్ బాలకృష్ణ

*నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త*

మండలంలోని చెర్వుగట్టు గ్రామ సర్పంచ్ మల్ల బాలకృష్ణ తన పుట్టిన రోజు సందర్భంగా గ్రామంలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు.



వృధ్దులకు పండ్లను పంపిణీ చేయడంతో పాటు గ్రామంలోని ప్రాధమిక పాఠశాలలో పిల్లలందరికీ స్కూల్ బ్యాగులను పంపిణీచేశారు.గ్రామ అభి వృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్న తమ సర్పంచ్ నిండునూరేళ్ళు చల్లగా ఉండాలని గ్రామస్థులు దీవించారు.కార్యక్రమంలో వార్డు సభ్యులు, యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్‌లో చేనేతకు మొండి చెయ్యి చూపిన మోడీ సర్కారు

*మోత్కూరు, ప్రభాతవార్త :*



కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో చేనేత పరిశ్రమకు మోడీ సర్కారు మొండి చెయ్యి చూపించిందని చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుండు వెంకటనర్సు విమర్శించారు. గురువారం మోత్కూరులో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ .. మోడీ సర్కారు అధికారంలోకి వచ్చి ఏడు సంవత్సరాలు దాటినా చేనేతకు బడ్జెట్‌లో నిధులను తగ్గించి గతంలో ఉన్న హెల్త్ ఇన్సూరెన్స్ ఐసీ ఐసీ లంబాడ్, ఔట్ కమ్ వర్క్‌షెట్, లాంటి సంక్షేమ పథకాలను మరియు సంక్షేమ బోర్డులు కూడా రద్దు చేసిందని విమర్శించారు. జీఎస్టీ పేరుతో నూలు రంగులతో పాటు నేసిన బట్టలపై కూడా పన్నులు వేసి చేనేత రంగాన్ని నిర్వీర్యం చేయడమే కాక కార్మికుల జీవితాలను దుర్భరం చేసిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో చేనేత నాయకులు పసునూరి నారాయణ, వంగరి బాలరాజు, కస్తూరి సంజీవ, పసునూరి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# నియామక పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి

## నియామక పత్రాలను అందజేసిన ఎమ్మెల్యే

*నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త*

ఇటీవలి చేపట్టిన అంగన్‌వాడీ నియామకాలలో భాగంగా నకిరేకల్ ప్రాజెక్టు పరిధిలో గల నకిరేకల్, కేతేపల్లి, కట్టంగూరు, నార్కెట్‌పల్లి, చిట్యాల మండలాలలో మంజూరైన 3 అంగన్‌వాడీ టీచర్ పోస్టులు, 16 ఆయా పోస్టులకు సంబంధించిన నియామక పత్రాలను గురువారం స్థానిక శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అందజేశారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సైపర్‌వైజర్, అంగన్‌వాడీ టీచర్లు ,సిబ్బంది ,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# శిలాఫలకం ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**తుంగతుర్తి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని వెంపటి గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తిని చాటిన వీర వనిత చాకలి ఐలమ్మ విగ్రహానికి ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బాపూజీ రజక సంఘం గ్రామ అధ్యక్షులు ఐతరాజు అంజయ్య డిమాండ్ చేశారు. గురువారం శిలాఫలకాన్ని ధ్వంసం చేసిన ప్రాంతాన్ని వారు పరిశీలించారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్‌కు వెళ్లి రజక సంఘం ఆధ్వర్యంలో పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం దోపిడి, పీడన నుంచి విముక్తి కోసం జరిగిన అనాటి సాయుధ రైతాంగ పోరాటంలో దొరల గడీలను గడగడ లాడించిన వీరనారి చాకలి ఐలమ్మ అని, ఆమె ధైర్యసాహసాలు, ఆశలు, ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని గ్రామంలో ఏర్పాటు చేసుకున్న విగ్రహాన్ని ముందు ప్రతిష్ఠించిన శిలాఫలకాన్ని ధ్వంసం చేయడం సిగ్గుచేటని అన్నారు. జరిగిన సంఘటనపై విచారణ జరిగించి దోసులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు. లేని పక్షంలో రజక సంఘం తరపున పెద్దఎత్తున ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బోనగిరి లక్ష్మీనారాయణ, మడిపెద్ది ముత్తయ్య, రామడుగుల కొమరయ్య, మడిపెద్ది బుచ్చి రాములు, వెంకన్న, రాములు, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# సంపన్న వర్గాలకే మేలు చేసే బడ్జెట్

**తుంగతుర్తి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:**



పార్లమెంటులో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ వల్ల పేద మధ్యతరగతి వర్గాలకు ఏమాత్రం మేలు చేసే విధంగా లేదని ఈ బడ్జెట్ మొత్తం సంపన్న వర్గాలకు అనుకూలంగా ఉందని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి శ్రీనివాస్ విమర్శించారు. శుక్రవారం మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బీజేపీ దేశంలో అత్యధికంగా ఉన్న పేద మధ్యతరగతి వర్గాన్ని కాకుండా కేవలం సంపన్న వర్గానికి మేలు చేసే విధంగా వ్యవహరించడం మంచిది కాదని అన్నారు. బడ్జెట్లో పేద మధ్య తరగతి వర్గానికి ఇస్తున్న సబ్సిడీల కోత ఎక్కువగా ఉన్నదని, ఉపాధి హామీ నిధుల్లో కోత విపరీతంగా ఉన్నదని, సామాన్య ప్రజలకు తీవ్రమైనటువంటి నష్ట కలిగించే ఈ బడ్జెట్‌ను ప్రజలందరూ వ్యతిరేకిస్తున్నారని అయినా ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు పెట్టుబడిదారులకు అనుకూలంగా వ్యవహరిస్తూ కోట్ల రూపాయలు వారికి రాయితీ ఇస్తుందని అన్నారు. బిజెపీ ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి బడ్జెట్‌ను ఈ దేశంలో ఉన్నటువంటి మేధావులు ప్రజాస్వామ్యవాదులు ప్రజలందరూ వ్యతిరేకించాలని కోరారు.

# ఆర్థిక సాయం అందజేత

**అర్వపల్లి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని అడివిమల గ్రామానికి చెందిన మత్స్యశాఖ సంఘం సభ్యులు నల్ల నర్సయ్య తండ్రి శ్రీరాములు ఇటీవల మృతి చెందారు. సంఘ సభ్యుని కుటుంబానికి 8000 రూపాయల ఆర్థిక సాయం మత్స్యశాఖ సంఘం ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు పిట్టల జానయ్య, సెక్రటరీ బంటు యాదగిరి, ఉపాధ్యక్షులు బండారు నాగరాజు, మంగ లక్ష్మయ్య, తారదుల సైదులు, ఎడ్ల సైదులు, వెంకన్న, నర్సయ్య, సభ్యులు పాల్గొన్నారు.

# సేవా ట్రస్ట్‌కు స్థలం విరాళం ఇచ్చిన కాకి కృపాకర్‌రెడ్డి

**ఆత్మకూర్ఎస్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:**



ఆత్మకూర్ మండల కేంద్రంలో పూర్వ విద్యార్థుల సేవా ట్రస్ట్ భవనం కోసం సుమారు 10 లక్షలు విలువ చేసే స్థలాన్ని ఉచితంగా ఇచ్చి గురువారం ట్రస్ట్ కోసం రిజిస్ట్రేషన్ చేసిన పత్రాలు ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ కొప్పుల రంగారెడ్డికి అందజేశారు. గతంలో పశువుల హాస్పిటల్ కోసం, వాటర్ ప్లాంట్‌కు ఉచితంగా స్థలాలకు ఇచ్చిన కృపాకర్‌రెడ్డికి ట్రస్ట్ తరుపున డాక్టర్ రంగారెడ్డి అభినందనలు తెలిపారు. పూర్వ విద్యార్థుల సేవలు గుర్తించి సహకారం అందజేసిన దాతలకు కాకి సోదరులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పుప్పాల మల్లయ్య, పోరెండ్ల సత్యం, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో పారిశుద్య కార్మికుని మృతి

## పలువురి పరామర్శ

**ఆత్మకూర్ఎస్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని బొప్పారం గ్రామ పంచాయితీ పారిశుద్య కార్మికుడు ఇందూరి లచ్చయ(60) అనారోగ్యంతో బుధవారం రాత్రి మృతి చెందాడు. గురువారం కుటుంబ సభ్యులకు ఎంపీడీఓ మల్సూర్‌నాయక్, ఎంపీఓ సంజీవ పరామర్శించారు. ఈసందర్భంగా ఎంపీడీఓ గ్రామపంచాయితీ నుండి రావాల్సిన జీతం, దహన సంస్కారాల కోసం రావాల్సిన డబ్బులు వెంటనే ఇప్పిస్తానని అన్నారు. ఈ సందర్భంగా లచ్చయ భార్యకు మండల సిబ్బంది యూనియన్ తరపున 5000 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. పరామర్శించిన వారిలో మండల గ్రామపంచాయితీ సిబ్బంది అధ్యక్షులు బండారు సైదులు, ప్రధాన కార్యదర్శి బొడ్డు పీటర్, ఉపాధ్యక్షులు పిడమర్తి ప్రసాద్, జిల్లా గౌరవ అధ్యక్షులు కొచ్చెర్ల అశోక్, మండల గ్రామ పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కెమికల్స్‌లేని శానిటరీ నాప్‌కిన్స్ అందించాలి

**హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్త్రీలకు రుతుస్రావ సమయంలో అవసరమైన కెమికెల్స్ లేని శానిటరీ నాప్‌కిన్స్‌లను ఉచితంగా అందించాలని విన్నపం ఒక పోరాటం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు చీకూరి లీలావతి కోరారు. గురువారం ఈ విషయమై పట్టణంలో స్వేచ్ఛ ఉమెన్స్ ఆర్గనైజేషన్ పాఠశాల, కళాశాల విద్యార్థినీలతో పట్టణంలో ర్యాలీ ని ర్వహించి అనంతరం ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా లీలావతి మాట్లాడుతూ మహిళ ఉద్యో గులకు, విద్యార్థినీలకు నెలసరి సమయంలో రెండు రోజులు సెలవులు ప్రకటించేలా పార్లమెంట్‌లో చట్టం చేయా లని ఆమె డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా ఈ విషయాన్ని తీసుకెళ్లేందుకు ఈనెల 8వతేదీన ఢిల్లీలోని జంతర్‌మం తర్ దగ్గర ధర్నా నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్య క్రమంలో విద్యార్థినీలు, టీచర్లు పాల్గొన్నారు.




# ఉపాధి హామీ పథకాన్ని తొలగించాలని చూస్తున్న కేంద్ర ప్రభుత్వం

**హుజూర్‌నగర్ ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**



నిన్న ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఉపాధి హామీ పథకానికి నిధులు తక్కువ కేటాయించడం చూస్తుంటే త్వరలో ఉపాధిహామీ పథకాన్ని తొలగించేందుకు కేంద్ర ప్రభుత్వం సంకేతాలు ఇస్తున్నట్లు ఉందని ఐఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదరి శ్రీ ఎరగాని నాగన్నగౌడ్ అన్నారు. గురువారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఐఎన్‌టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు జనక్ ప్రసాద్, ప్రధాన కార్యదర్శులు చంద్రశేఖర్, భాస్కర్‌రెడ్డిల తో కలిసి ఆయన మాట్లాడారు. సింగరేణి కోల్ మైన్స్‌లో 4 బ్లాక్‌లను ప్రైవేట్ గుత్తేదారులకు కాంట్రాక్ట్ ఇవ్వడం కార్మికలోకం సహించరని, డా.జి.సంజీవరెడ్డి నేతృత్వ ంలో దేశవ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని వారు హెచ్చరి ంచారు. అదే విధంగా ముఖ్యమంత్రి కెసిఆర్ 2014 ఎన్నికల సమయంలో మున్సిపల్ కాంట్రాక్ట్ కారి ్మకులను క్రమ బద్ధీకరణ చేస్తామని హామీ ఇచ్చి నేటికి అమలు చేయలేదన్నారు. ఈ సమావేశంలో ఐఎన్‌టియుసి రాష్ట్ర నాయకులు అదిల్ షరీఫ్, విజయ్‌కుమార్ యాదవ్, రాజు, రవీంద్రనాథ్, జగన్‌మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో అధ్యయనోత్సవాలు

**హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**



స్థానిక రామాలయంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా రెండవరోజు గురు వారం అధ్యయనోత్సవం వైభవంగా నిర్వహించారు. ప్రాతఃకాల ప్రబోధిక నివేదన జరిపి ఆళ్వారాదులను పల్లకిలో అధిష్టింపజేశారు. అధ్యాపక స్వా ములు ద్రావిడ వేదపారాయణాన్ని అనుసంధానం చేశారు. దేవాలయం చుట్టూ భక్తులు ప్రదక్షణలు నిర్వహించారు. ఈ కా ర్యక్రమంలో పూజారులు, స్థానాచార్యులు, దేవాలయ అభివృద్ధి కమిటి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# లక్ష్మీపురం గౌడ సంఘం అధ్యక్షుడి ఎన్నిక

**కోదాడ టౌన్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**



మున్సిపాలిటీ పరిధిలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన గౌడ సంఘం అధ్యక్ష ఎన్నిక గురువారం ఏకగ్రీవంగా జరిగింది. అధ్యక్షుడిగా మేకపోతుల సత్య నారాయణగౌడ్‌ను, ఉపాధ్యక్షులుగా గౌని తిరపయ్యను ఎన్నుకున్నారు. గౌడ సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన సత్యనారాయణగౌడ్ గ్రామంలో కంఠ మహేశ్వరస్వామి, సురమాంబదేవిల ఆలయ నిర్మాణానికి రూ. 1,05,116 ను విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌడ కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రూ. 25 వేలు విరాళం

**నడిగూడెం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**

స్థానిక శ్రీ షిర్డి సాయిబాబా మందిరంలో భోజనశాల నిర్మాణానికి గాను దాత ముందుకు వచ్చి రూ. 25 వేలు విరాళం ప్రకటించారు. రిటైర్డ్ ఉపా ధ్యాయులు దేవులపల్లి సీతారామారావు విజయలక్ష్మి దంపతులు గురువారం ట్రస్టు కమిటీ సభ్యులకు విరాళాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మండవ వెంకటేశ్వరరావు, అనంతుల కృష్ణయ్య, పసుపులేటి భిక్షం, మహేష్, ఆలయ అర్చకులు రాజశేఖరశర్మ తదితరులు పాల్గొన్నారు.

## భాషా పండితుల సహాయ నిరాకరణ

నడిగూడెం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



గ్రేడ్ -2 భాషా పండితులకు పదోన్నతులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మండలంలోని రామాపురం ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో గురువారం సహాయ నిరాకరణ కార్యక్రమం చేపట్టారు. నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ప్రభుత్వం స్పందించి వెంటనే పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారమయ్యేంత వరకు సహాయ నిరాకరణ కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలను సంరక్షించాలి

నడిగూడెం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నాటిన మొక్కలను సంరక్షించాలని ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు అన్నారు. మండలం లోని చాకిరాల గ్రామంలో మొక్కలను ఆమె పరిశీలించారు. మొక్కలకు చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని నిత్యం నీరు పోస్తూ సంరక్షణ చర్యలు చేపట్టాలని ఉపాధి సిబ్బందిని ఆదేశించారు. మొక్కలు దెబ్బతినకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో నగేష్, సిబ్బంది ఉమ్లానాయక్, రాంబాబు, భూలక్ష్మి, సులోచన తదితరులు పాల్గొన్నారు.

## రూ. 60 వేలు విరాళం


నడిగూడెం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



మండలంలోని బృందావనపురం గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు గాను దాతలు ముందుకు వచ్చి విరాళం ప్రకటించారు. సర్వేజన ఫౌండేషన్ వ్యవస్థాపకులు, చైర్‌పర్సన్ బండారు కవిత అమరేందర్‌రెడ్డి రూ. 60 వేలు విరాళాన్ని గురువారం అందజేశారు. మాజీ సర్పంచ్ మండవ అంతయ్యకు సదరు పైకాన్ని అందించారు. ఈ సందర్భంగా దాతలను అభినందించారు. ఈ కార్య క్రమంలో వాగ్దేవి విద్యా సంస్థల చైర్‌పర్సన్ బాణాల వసంత వెంకటరెడ్డి, వెంకటనారాయణరెడ్డి, శ్రీనివాస్, నాగేశ్వరరావు, వెంకన్న, మాధవరావు, మధుసూదన్, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ అవార్డు గ్రహీతకు సన్మానం

నడిగూడెం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



ఉత్తమ ఎంపీడీవోగా అవార్డు పొందిన ఎం. ఎర్రయ్యను గురువారం మండల పరిషత్ సిబ్బంది ఘనంగా సన్మానించారు. మరిన్ని అవార్డులు సాధించా లని ఆకాంక్షించారు. మండల అభివృద్ధికి చేసిన కృషి ఫలితంగానే అవార్డు లభించిందని ఘనంగా సన్మానించడం సంతోషంగా ఉందని ఎర్రయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యాతాకుల జ్యోతి మధు బాబు, ఎంపీవో లింగారెడ్డి, సూపరింటెండెంట్ సయ్యద్ ఇమామ్ తది తరులు పాల్గొన్నారు.

# పురాతన లక్ష్మీనర్సింహస్వామి దేవాలయ అభివృద్ధికి కృషి: ఎంపీపీ

మునగాల, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

మండల పరిధిలోని కృష్ణానగర్ గ్రామ శివారులోని గుట్టల్లో కొలువై ఉన్న 600 సంవత్సరాల చరిత్ర కలిగిన లక్ష్మీనర్సింహ స్వామి పురాతన దేవాలయ అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని ఎంపీపీ యలకా బిందు నరేందర్‌రెడ్డి అన్నారు. గురువారం పురాతన లక్ష్మీనర్సింహస్వామి దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల చరిత్ర గల లక్ష్మీనర్సింహస్వామి దేవాలయ విశిష్టతను దేవాదాయశాఖ, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి మంత్రి జగదీష్‌రెడ్డి, ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ సహకారంతో దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తానని, దేవాలయానికి వెళ్లడానికి రహదారి సౌకర్యం, దేవాలయ ప్రాంగణంలో మౌళిక వసతులైన తాగు నీరు, విద్యుత్ లైన్ల ఏర్పాటు, భక్తులకు కనీస సౌకర్యాలు ఏర్పాటు చేసేందుకు తప్పకుండా తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు. అదే విధంగా పురాతన ఆలయాన్ని వెలుగులోకి తీసుకువచ్చి అభివృద్ధి చేసేందుకు ఆలయ ప్రధాన అర్చకులు వారణాసి బుచ్చిరామయ్యశాస్త్రి చేస్తున్న కృషి చాలా గొప్పదని వారికి



సంపూర్ణ సహాయ సహకారాలు అందించి భవిష్యత్‌లో దేవాలయానికి పూర్వ వైభవం తీసుకువచ్చి అభివృద్ధికి అన్ని రకాలుగా సహకరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వీరంరెడ్డి లింగారెడ్డి, కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్, గ్రామపంచాయితీ పాలకవర్గం సభ్యులు పాల్గొన్నారు.

## గుగులోతు రాజునాయక్‌ను పరామర్శించిన కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి

కోదాడ రూరల్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఎర్రవరం ఎంపిటిసి, భీక్యాతండా వాస్తవ్యులు గుగులోతు రాజునాయక్ కాలుకు పక్షవాతం వ్యాపించడం వలన కాలు తీసేయడం జరిగింది. ఈ సందర్భంగా గురువారం బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ మాజీ ఇంచార్జి కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి రాజునాయక్ ఇంటికి వెళ్లి పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా రూ. 15 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ బిఆర్ఎస్ అధ్యక్షుడు రావుల వెంకటేశ్వర్లు, మాజీ గ్రామశాఖ అధ్యక్షుడు బెల్లంకొండ వెంకటేశ్వర్లు, మాజీ గ్రామ సర్పంచ్ సుల్తాని ముత్తయ్య, గ్రామ సర్పంచ్ అంబేద్కర్, మాలోతు ధనమూర్తి, గుగులోతు నాగరాజు, కృష్ణ, గుగులోతు సక్రియ, వెంకన్న, గుగులోతు భీమా, గుగులోతు వీరన్న, గుగులోతు బాలాజి, నంద, నాగిరెడ్డి, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

అదే విధంగా గ్రామానికి చెందిన మండల కోఆప్షన్ సభ్యులు ఉద్దండు అమ్మమ్మ హుస్సేన్‌భీ మృతి చెందడంతో శశిధర్‌రెడ్డి పార్ధీవదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో చిలుకూరు జడ్పీటీసి బొలిశెట్టి శిరీష నాగేంద్రబాబు, బిఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు భాషబోయిన భాస్కర్, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, ఎస్కె మీరా, హసన్‌ఆలీ, నిజాం, రఫీ, రమణారెడ్డి, దున్నా ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## సర్వేజనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

కోదాడ రూరల్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



ప్రతిభ కలిగి పేదరికంలో ఉన్న విద్యార్థులకు సర్వేజనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉన్నత చదువులకు సహకారం అందిస్తామని సర్వేజనా ఫౌండేషన్ చైర్‌పర్సన్ బండారు కవితారెడ్డి పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డితో కలిసి డిజిటల్ పాఠ్య పుస్తకాలను ఉచితంగా అందజేసి మాట్లాడారు. కరోనా విపత్కర పరిస్థితుల్లో ఎంతో మంది పేద విదా ్యర్థులు విద్యకు దూరమయ్యారని, సర్వేజనా ఫౌండేషన్ స్థాపించి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పేద విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ప్రోత్సాహకరంగా ఉండేందుకు సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. అలాగే ప్రతిభ కలిగి పేదరికంలో ఉన్న విద్యార్థులకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉన్నత చదువులు చదివిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు లింగయ్య, ఫౌండేషన్ సభ్యులు ప్రసాద్‌రావు, ఎంఎల్ఎన్‌రెడ్డి, జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

## మామిడి రాములు త్యాగం మరువలేనిది

మునగాల, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామానికి చెందిన సిపిఎం గ్రామశాఖ సభ్యులు మామిడి రాములు అకాల మరణం సిపిఎం పార్టీకి తీరని లోటని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం రాత్రి రోడ్డు ప్రమాదంలో మరణించిన రాములు మృతదేహానికి పూలమాలల వేసి నివాళులు అర్పించి గురువారం గ్రామంలో నిర్వహించిన అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో పార్టీ కార్యక్రమాలను అమలు చేయడంలో ఆయన ముందుండేవాడన్నారు. క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా గ్రామంలో అందరి మన్ననలు పొందిన కార్యకర్తగా గుర్తింపు పొందాడని, పార్టీ పట్ల అంకితభావంతో పనిచేసే గొప్ప నాయకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ముల్కలపల్లి రాములు, మిట్టగణుపుల ముత్యాలు, ఒట్టెపు సైదులు, ఎస్కె సైదా, నందిగామ సైదులు, రావులపెంట వెంకన్న, రేఖ లింగయ్య, ముల్కలపల్లి సైదులు, ఇంటూరు హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉపాధ్యాయుడు మృతికి సంతాపం

నడిగూడెం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

మండల కేంద్రమైన నడిగూడెంకు చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు యలకా నారాయణరెడ్డి మృతి పట్ల కోదాడ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి, పలువురు నాయకులు సంతాపం తెలిపారు. గురువారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన మృతి తీరని లోటన్నారు. నారాయణరెడ్డి పార్థీవదేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో చిలుకూరు జడ్పీటీసి శిరీష నాగేంద్రబాబు, నూనె నాగన్న, ఎంపిటిసి గుండు శ్రీనివాస్, రమణారెడ్డి, కాసాని వెంకన్న, రామిరెడ్డి, విజయరామారావు, ప్రవీణ్, రఫీ తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే చిరుమర్తిని సన్మానించిన శివాలయ కమిటీ సభ్యులు

**కేతేపల్లి,2ఫిబ్రవరి,ప్రభాతవార్త:**

కేతేపల్లి మండలం ఇనుపాముల గ్రామంలో శ్రీశ్రీశ్రీ పచ్చల పార్వతి సోమేశ్వర స్వామి నూతన దేవాలయ నిర్మాణానికి నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య ముఖ్య మంత్రి కెసిఆర్ ద్వారా 6కోట్ల 50లక్షల రూపాయల నిధులు అదేవిదంగా గుట్టపైన ఆలయ నిర్మాణానికి రెండు ఎకరాల స్థలం కేటాయించినందుకుగాను గురువారం ఎమ్మెల్యేను శివాలయ కమిటి తరుపున కమిటి సభ్యులు కృతజ్ఞతలు తెలిపి,ఘనంగా సన్మానించారు. శివాలయ కమిటి చైర్మన్ కానుగు యాదగిరిగౌడ్, జెడ్పిటిసి బొప్పని స్వర్ణలత సురేష్, సర్పంచ్ జాల వెంకట్‌రెడ్డి,శివాలయ డైరెక్టర్లు పాశం లలిత ప్రభాకర్‌రెడ్డి బత్తుల సత్యనారాయణరెడ్డి, దర్శనపు లింగయ్య, ఉప సర్పంచ్ చిత్తలూరి గోపాల్,ఆలయ పూజారివేణు శర్మ, బత్తుల శేఖర్‌రెడ్డి, మాచర్ల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



# దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే రవీంద్రకుమార్

**కొండమల్లేపల్లి,2ఫిబ్రవరి, ప్రభాతవార్త:**

కొండమల్లేపల్లి పట్టణంలోని వినాయకుడి దేవాలయం వద్ద, రేణుకా ఎల్లమ్మతల్లి దేవాలయాలలో దేవరకొండ శాసనసభ్యులు,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్ గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ,ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని అన్నారు.దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.అనంతరం ఎమ్మెల్యేను ఆలయ కమిటి సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి జెడ్పిటిసి కంకణాల ప్రవీణవెంకట్‌రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్‌గౌడ్, జెడ్పిటిసి సలహాదారు పసునూరి యుగందర్,రైతు బంధు అధ్యక్షుడు కేసాని లింగారెడ్డి,బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమావత్ దస్రు,ఉపసర్పంచ్ గంధం సురేష్,మాడుగుల



యాదగిరి, వాస్కుల కాశయ్య, రమావత్ భీమ్ సింగ్,రమావత్ లాలునాయక్, రాములు,వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివద్ధికి ప్రభుత్వం కృషి

**. ఎమ్మెల్యే రవీంద్రకుమార్**

**కొండమల్లేపల్లి,2ఫిబ్రవరి, ప్రభాతవార్త:**

గ్రామాల అభివద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని దేవరకొండ శాసనసభ్యులు,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. గురువారం కొండమల్లేపల్లి మండలం గౌరికుంట తండావద్ద నూతనంగా నిర్మించిన ఆర్చిని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో చింతపల్లి జెడ్పిటిసి కంకణాల ప్రవీణవెంకట్‌రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్‌గౌడ్, జెడ్పిటిసి సలహాదారు పసునూరి యుగందర్,రైతు బంధు అధ్యక్షుడు కేసాని లింగారెడ్డి,బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమావత్



దస్రు,స్థానిక సర్పంచ్ రమావత్ దిప్ల,రమావత్ కృష్ణ, గంధం సురేష్,మాడుగుల యాదగిరి, వాస్కుల కాశయ్య, రమావత్ భీమ్ సింగ్,రమావత్ ,లాలునాయక్, రాములు,తదితరులు పాల్గొన్నారు.

# కార్పోరేట్ సంస్థలకు బిజెపి ప్రభుత్వం దాసోహం

**హుజూర్‌నగర్ ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**

కార్పోరేట్ సంస్థలకు బిజెపి ప్రభుత్వం దాసోహం అయిందని సిపిఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు గన్నా చంద్రశేఖర్ విమర్శించారు. గురువారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన ముఖ్యనాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కే ంద్ర బిజెపి ప్రభుత్వ విధానానికి బడ్జెట్ తార్కాణమన్నారు. పేదలకు లబ్ది చేకూర్చే గ్రామీణ ఉపాధి హామీ పథకానికి నిధులు తగ్గించి వారి ప్రాధాన్యత ఏంటో చెప్పకనే చెప్పారన్నారు. బిజెపి పాలనలో వ్యవసాయరంగం, రైతాంగం నిరాదరణకు గరవుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చినా కనీస మద్దతు ధర అటకెక్కించినట్లు కనపడుతుందన్నారు. కార్పోరేట్లకు మద్దతు ఇచ్చేలా ఇన్‌కమ్ టాక్ స్ కట్టే వారికి సబ్సిడీలు పెంచారని అన్నారు. రైల్వేలను ప్రైవేటీకరిస్తూ ప్రైవేట్ సంస్థలకు మేలు జరిగేలా నిధులు ఖర్చు చేస్తున్నారన్నారు. ప్రభుత్వఖర్చుతో




ప్రైవేట్ సంస్థలకు లబ్ది చేకూరేలా నిధుల కేటాయింపు జరిగిందన్నారు. సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్, పోకల వెంకటేశ్వర్లు, సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, నాయకులు జక్కుల రమేష్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## రామచంద్ర కుటుంబానికి ఆర్ధిక సహాయం

**తిరుమలగిరి ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**

తిరుమలగిరి కరెంట్ షాక్‌తో మరణించిన రామచంద్రు కుటుంబానికి బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు సంకెపల్లి రఘునందన్‌రెడ్డి ద్వారా రూ.10వేల ఆర్థిక సహాయాన్ని తిరుమలగిరి రై తు బంధు కోఆర్డినేటర్ సంకెపల్లి నరోత్తమరెడ్డి అందజేశారు. ఎండి.షకీల్‌పాష, యాకూబ్‌పాష, ఎల్సోజు రవీందర్, వేల్పుల లింగయ్య, కందుకూరి సుధాకర్, ఖాసిం, శాలివాహన సంఘం అధ్యక్షుడు పాలబిందెల వెంకన్న, టీచర్ పాలబిందెల



వెంకన్న,గాదరబోయిన వీరన్న, జక్కుల రమేష్, వీరన్న పాల్గొన్నారు.

# విశ్వకర్మల సంక్షేమంకోసం విశ్వకర్మయోజన

**.... కేంద్రప్రభుత్వ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేసిన విశ్వకర్మలు**

**కేతేపల్లి,2ఫిబ్రవరి,ప్రభాతవార్త:**

విశ్వకర్మ సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పేరుతో సంచలనాత్మకమైన నిర్ణయం తీసుకుంది.విశ్వకర్మలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించకపోయినా కేంద్ర ప్రభుత్వం గుర్తించినందుకు యావత్ విశ్వకర్మ సంతోష వ్యక్తం చేస్తున్నట్లు విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం జిల్లా నాయకులు తాడోజు నరసింహాచారి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కళ్ల తెరిచి విశ్వకర్మ కార్పోరేషన్, టెక్నిహాట్స్,ఇండస్ట్రియల్ కారిడార్స్ విశ్వకర్మబంధు ,50 సంవత్సరాలు నిండిన విశ్వకర్మ వృత్తి కళాకారులకు ఫించన్ వెంటనే కల్పించాలని డిమాండ్ చేశారు.

# రేణుకా ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు

**...ఎంపిపి రేఖ శ్రీదర్‌రెడ్డి**

**కొండమల్లేపల్లి,2ఫిబ్రవరి, ప్రభాతవార్త:**



కొండమల్లేపల్లి పట్టణంలోని వినాయకుడి దేవాలయం వద్ద, రేణుకా ఎల్లమ్మతల్లి దేవాలయాలలో ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని , ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ మంగ్యానాయక్, వస్కుల లింగయ్య, సేవనాయక్, మహేందర్, పిల్లి శ్రీను, కార్తీక్, అంజి, తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదంలో డబ్బాకొట్టు దగ్ధం

**నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**



నేరేడుచర్ల మండలం పెంచికల్‌దిన్న గ్రామంలో అంబేద్కర్ విగ్రహం పక్కన వల్లాడ్స్ మైసమ్మ టిఫిన్ డబ్బాకొట్టు విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమైంది. ఈ అగ్ని ప్రమాదంలో మైసమ్మ రూ.12 వేల సామాను దగ్ధమై ఆస్తి నష్టం సంభవించింది. దీంతో ఆమె జీవనోపాధి కోల్పోయిందని తగు ఆర్థిక సహాయం అందించాలని కోరుతూ నేరేడుచర్లతహసిల్దార్ వి.సరితకు కాంగ్రెస్‌పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఊట్కూరి సైదులు ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు.

# ఘనంగా సాయినాధుని పల్లకీ సేవాఉత్సవం

**మేళ్ళచెరువు ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**

స్థానిక శ్రీషిర్డీ సాయిబాబా ఆలయంలో గురువారం సందర్భంగా పల్లకీసేవ ఉత్సవ కార్యక్రమాలు, హారతులు, పంచామృతాభిషేకములు, భజనలు, గుడిసేవలు, విశేషఅర్చనలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కొంకపాక వెంకటేశ్వరశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, లక్ష్మినర్సింహాచార్యులు, సురేంద్రశర్మ,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# వరికి ప్రత్యామ్నాయ పంటగా ఆయిల్‌ఫామ్ సాగు చేసుకోవాలి

**- ఉద్యానశాఖ అధికారి వి.స్రవంతి**

*తిరుమలగిరి ఫిబ్రవరి 2 ప్రభాతవార్త*

నీటి వసతి ఉన్న రైతులు వరికి ప్రత్యామ్నాయ పంటగా ఆయిల్‌ఫామ్ సాగు చేసుకోవాలని తుంగతుర్తి ప్రాంతీయ ఉద్యానశాఖ అధికారి వి.స్రవంతి తెలిపారు. తిరుమలగిరి మండలపరిధిలోని జలాల్‌పురం గ్రామంలో పతంజలి ఫుడ్ కంపెని లిమిటెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రైతు అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడుతూ నీటివసతి ఉన్న రైతులు ఆయిల్ పంటను సాగు చేసినట్లయితే తక్కువ సమయంలో అధిక ఆదాయం పొంది ఆర్థికంగా అభి వృద్ధి చెందే అవకాశం ఉందని చెప్పారు. ప్రభుత్వపరంగా ఆయిల్‌ఫామ్ పంటను సాగు చేసే రైతులకు అన్ని విధా లుగా రాయితీలు అందించడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఉద్యానవనశాఖ ద్వారా అందించే రాయితీలనురైతు లు సద్వినియోగం చేసుకొని ఈ పంటను సాగు చేసి అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆగ్రామ స ర్పంచ్ కె.వెంకన్న, కార్యదర్శి ఎం.రాధిక, పతంజలి ఫుడ్ లిమిటెడ్ కంపెనీ మేనేజర్ అలీషా, క్షేత్రఅధికారి వి.శశి



కుమార్, క్షేత్ర సహాయకులు రంగు ముత్యంరాజు, భద్రాచలం డిప్ కంపెనీ ప్రతినిధి సైదులు, మాజీ ఎంపిటిసి దాచేపల్లి వెంకన ్న, దొంగరి రవి, దొంగరి సోమయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గుత్తా జన్మదిన వేడుకలు

*చిట్యాల, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త*

శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి 69వ జన్మదిన వేడుకలను చిట్యాలలో ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకలకు గుత్తా తనయుడు అమిత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేశారు. అందరికీ అందుబాటులో ఉంటూ అందరి మన ్ననలు పొందుతున్న సుఖేందర్‌రెడ్డి అడుగుజాడలల్లో నడుస్తూ ఆయనను ఆదర్శంగా తీసుకుని తన రాజకీయ ప్రయాణం మొదలు పెడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, కౌన్సిలర్లు పందిరి గీత రమేష్, కోనేటి కృష్ణ, బిఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఆవుల ఐలయ్య యాదవ్, పార్టీ పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్యగౌడ్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు తేరట్‌పల్లి హనుమంతు, పోలా పెద్దయ్య, వేలుపల్లి వెంకటేశ్వర్లు, రమేష్, ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు వాసా విద్యాసాగర్, బిఆర్‌ఎస్ నాయకులు



కర్నాటి ఉప్పల్‌రెడ్డి, జెయారపు శివ, గుండెబోయిన సైదులు, దాసరి నరసింహ, ముబీన్, కలకుంట్ల రవి, పోలేపల్లి సత్యనారాయణ, కుక్కల భిక్షం, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి నాయకులపరామర్శ

*చిట్యాల, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త*

మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు శివపరామర్శాలయం వీధికి చెందిన రైతు దగ్గుల లచ్చయ్య యాదవ్(78) అనారోగ్యంతో భాదపడుతూ గురువారం మృతి చెందారు. బిజెపి నాయకులు శేపూరి రవీందర్ లచ్చయ్య మృతదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. లచ్చయ్య కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. బిజెపి నాయకులు చికిలంమెట్ల అశోక్, మాస శ్రీనివాస్, గంజి గోవర్ధన్, రావుల వెంకన్న తదితరులు ఉన్నారు.

# నేటి నుండి 9వ వార్డులో కంటి వెలుగు కార్యక్రమం

*చిట్యాల, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త*

మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు ప్రజలకు నేటి నుండి రెండు రోజుల పాటు కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వార్డు కౌన్సిలర్ బెల్లి సత్తయ్య తెలిపారు. మున్సిపాలిటీ కార్యాలయంలో జరుగుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజలందరూ తమ కంటికి సంబంధించిన రుగ్మతలకు చికిత్స పొందవచ్చన్నారు.

# నియామక ఉత్తర్వులు అందజేత

*చిట్యాల, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త*




ఐసిడిఎస్ మునుగోడు ప్రాజెక్టు పరిధిలో గల మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ టీచర్, ఆయా పోస్టులకు గురువారం నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య చేతుల మీదుగా నియామక ఉత్తర్వులను అందజేశారు. మండల పరిధిలోని చిట్యాల - 1 కేంద్రంలో అంగన్‌వాడీ ఆయా, వెంకటాపురంలో అంగన్‌వాడీ ఆయా, పెద్దకాపర్తిలో అంగన్‌వాడీ ఆయా, వెంబావిలో అంగన్‌వాడీ టీచర్ల పోస్టులకు ఆయన నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపివో కవిత, సూపర్‌వైజర్ రోజా, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు

# గుత్తా జన్మదిన వేడుకలు

*చిట్యాల రూరల్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త*



సుంకెనపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలను బిఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ౕ కక్కిరేణి బొందయ్య, పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు పంతంగి మధనాచారితో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రాధమిక పాఠశాలలో విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేసి మాట్లాడారు. ఇంకా మరెనో ్న పదవులు అధిరోహించాలని ఆకాం క్షించారు. పార్టీ గ్రామశాఖ కార్యదర్శి బల్గూరి సైదులు, మాజీ సర్పంచ్ కక్కిరేణి నర్సింహ, విద్యా కమిటీ చైర్మన్ లింగస్వామి, కోఆప్షన్ సభ్యులు మత్స్యగిరి, భిక్షం, లింగస్వామి, భిక్షపతి, ి మల్లయ్య, షేక్ రషీద్, బాతరాజు నరేష్ పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

*చిట్యాల రూరల్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త*



ఎలికట్టె గ్రామానికి చెందిన ముడుదుడ్ల శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. బిజెపి రాష్ట్ర నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ శేపూరి రవీందర్ ఆ గ్రామంలోని మృతుని నివాసానికి వెళ్లి శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కుమార్తెకు రూ. 5 వేల నగదును ఆర్థిక సాయంగా అందజేశారు.సర్పంచ్ ఉయ్యాల సత్తయ్యగౌడ్, బిజెపి జిల్లా నాయకులు పల్లపు బుద్దుడు, లింగస్వామి, మాస శ్రీనివాస్, గంజి గోవర్ధన్, వెంకన్న, కోరబోయిన లింగస్వామి, రూపని నర్సింహ, పవన్, సందీప్, విజయ్, చింటు, మహేష్, శివ, నాగరాజు, వేణు,రాజురెడ్డి, ప్రశాంత్, సంతోష్ పాల్గొన్నారు.

# కంటి వెలుగు కార్యక్రమాన్ని

## పరిశీలించిన కౌన్సిలర్

*తిరుమలగిరి ఫిబ్రవరి 2 ప్రభాతవార్త*



తిరుమలగిరి మున్సిపాల్టీ పరిధిలోని 12వ వార్డు గడీలో నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆ వార్డు కౌన్సిలర్ సంకెపల్లి జ్యోతి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ప్రతి ఒక ్కరు పరీక్షలు నిర్వహించుకొని అవసరం ఉన్నవారు అద్దాలు తీసుకొని మందులు వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డా.మల్లెల వందన, సిహెచ్‌వో బిచ్చునాయక్, క్యాంప్ డాక్టర్ వాసవి, సంధ్యారాణి,మున్సిపల్ మేనేజర్ ఖదీర్, విజయ, ఆశ కార్యకర్తలు, ఆర్‌పిలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌ఆర్‌ఎస్పీ కాలువలోపడి వ్యక్తి మృతి

*తిరుమలగిరి ఫిబ్రవరి 2 ప్రభాతవార్త*



తిరుమలగిరి మండలంలోని కోక్యానాయక్‌తండా గ్రామపంచాయతీ పరిధిలో ఆ గ్రామానికి చెందిన వ్యక్తి ఎస్‌ఆర్‌ఎస్‌పి కెనాల్‌లో గురువారం పడి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. అతని భార్య ధరావత్ మౌనిక ఇ చ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కాలువలో వెతకగా మృతదేహం లభించిందని ఎస్‌ఐ శివకుమార్ తెలిపారు.తం డా వాసులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గురువారం ఉదయం ధరావత్ మాను జలాల్‌పురం గ్రామానికి వెళ్లి వస్తూ ప్రమాదవశాత్తు కాలువలో పడి చనిపోయాడని గ్రామస్థులు, పోలీసులు ఉదయం నుండి గాలింపు చేయగా గురువారం సాయంత్రం మృతదేహం లభించిందని మాను భార్య మౌనిక ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# ఐదు ఇసుక ట్రాక్టర్లు సీజ్

*తిరుమలగిరి ఫిబ్రవరి 2 ప్రభాతవార్త*

తిరుమలగిరి మండలంలోని తాటిపాముల బిక్కేరు వాగునుండి రాత్రి సమయాలలో అనుమతులు లేకుండా అక్రమఇసుక రవాణా చేస్తున్న 5 ఇసుక ట్రాక్టర్లను సీజ్ చేశామని ఎస్‌ఐ శివకుమార్ తెలిపారు. అనుమతులు లేకుండా బిక్కేరు వాగు నుండి ఇసుకను తరలిస్తే కేసులు నమోదవుతాయని తెలిపారు. ఒకటి, రెండుసార్లు కాకుండా మళ్లీ మ ళ్లీ ఇసుక రవాణా చేసినట్లయితే కేసులు నమోదు చేసి మైనింగ్, తహసిల్దార్‌కు అప్పజెపుతామని తెలిపారు.

# జర్నలిస్ట్ గిరియాదవ్‌పై దాడి హేయమైన చర్య

*తిరుమలగిరి ఫిబ్రవరి 2 ప్రభాతవార్త*

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మున్సిపాల్టీ అవినీతిపై వార్త రాశాడన్న నెపంతో నవ తెలంగాణ మోత్కూర్ రిపోర్టర్ గిరియాదవ్‌పై దాడి చేయడం బాధాకరమని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని భారత యాదవ సంఘరాష్ట్ర కార్యదర్శి బుక ్కరాజు తిరుపతి అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మున్సిపల్ చైర్మన్ భర్త, అనుచరులు విలేకరి ఇంటి మీదకు వచ్చి దాడి చేయడం అమానుషమని, విలేకరిని కొట్టి అతని భార్య, తల్లి పట్ల అనుచితంగా ప్రవర్తించడం హేయమైన చర్య అన్నారు. దాడి చేసిన వారిపై వెంటనే చట్టపరమైన చర్యలు తీ సుకోవాలని లేని ఎడల యాదవ సంఘం ఆధ్వర్యంలో ఆందోళన ఉధృతం చేస్తామని తెలిపారు. ఆయన వెంట సతీష్, జంపంగి యాదవ్ తదితరులున్నారు.

# విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత



చిట్యాల రూరల్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయన కుమారుడు, గుత్తా వెంకట్‌రెడ్డి మెమోరియల్ ట్రస్టు చైర్మన్ గుత్తా అమిత్‌కుమార్‌రెడ్డి గురువారం మండలంలోని ఉరుమడ్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు ఉయ్యాల నాగరాజుగౌడ్, నాయకులు మర్రి రమేష్, ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు దూదిగామ స్వామి, ఉపాధ్యాయులు కోనేటి కృష్ణ, లతీఫ్, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## పట్టువస్త్రాలంకరణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్సీ



హాలియా, ప్రభాతవార్త ఫిబ్రవరి 2:

అనుముల మండలం మదారిగూడెం గ్రామంలో అనుముల మండల ఎంపీపీ సుమతిపురుషోత్తం సోదరుడి కుమార్తెల నూతన పట్టువస్త్రాలంకరణమహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి గురువారం హాజరయ్యారు. ఈసందర్భంగా చిన్నారులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో తిరుమలగిరి ఎంపీపీ అంగోతు భగవాన్‌నాయక్, కేవీ రామారావు, గాలి రవికుమార్, అల్లి పెద్దిరాజు, రవినాయక్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ సైదయ్య, సైదులు పాల్గొన్నారు

## రేషన్ డీలర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

మిర్యాలగూడ క్రైం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



ప్రజాపంపిణి వ్యవస్థ ద్వారా దారిద్ర్యరేఖకు దిగువనున్న కు టుంబాలకు ప్రభుత్వం రాయితీపై అందిస్తున్న నిత్యావసర సరుకుల పంపిణీలో రేషన్ డీలర్లు ఎదురో్కంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మిర్యాలగూడ ఎంఎల్ఎస్ పాయింట్‌కు నూతనంగా అధ్యక్షునిగా ఎన్నికైన ఎస్‌కె అహ్మద్‌ఖాన్ అన్నారు. ఇటీవల మిర్యాలగూడ డివిజన్ రేషన్‌డీలర్ల సంఘం అధ్యక్షులు పగిళ్ల వెంకటేశ్వర్లు అధ్యక్షతన జిల్లా రేషన్‌డీలర్ల సంఘం అధ్యక్షులు పారేపల్లి వెంకటేశ్వర్లు అధ్వర్యంలో నిర్వహించిన మి ర్యాలగూడ ఎంఎల్ఎస్ నూతన కార్యవర్గ సమావేశంలో ఈ మేరకు కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ప్రధానకార్యదర్శిగా బడుగుల లింగయ్యయాదవ్, కోశాధికారిగా ధనావత్ రాములునాయక్, ఉపాధ్యక్షులుగా గందె నాగేశ్వర్‌రావు, నామా పిచ్చయ్య, సంయుక్త కార్యదర్శిగా మాచనబోయిన కృష్ణమూర్తితో పాటు ఇతర కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నట్లు తెలిపారు. .

# అంగన్‌వాడీ టీచర్లు సేవాభావంతో వ్యవహరించాలి: ఎమ్మెల్యే భగత్



హాలియా, ప్రభాతవార్త ఫిబ్రవరి 2:

గర్భిణీలు, బాలింతరాలు, మూడు సంవత్సరాల లోపు పిల్లలకు పౌష్టికాహారాన్ని అందించడంలో అంగన్‌వాడీల పాత్ర ఎంతో కీలకమని అంగన్‌వాడీ టీచర్లు సేవాభావంతో వ్యవహరించాలని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. గురువారం హాలియాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నాగార్జునసాగర్ నియోజకవర్గంలో నూతనంగా ఎంపికైన అంగన్‌వాడీ టీచర్లకు నియామక పత్రాలను అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ మాతాశిశు సంరక్షణ కోసం ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, ఆరోగ్య తెలంగాణే ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, రాష్ట్ర మాజీ అగ్రో చైర్మన్ యడవల్లి విజయేందర్‌రెడ్డి, జెడ్పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి, ఎంపీపీ బొల్లం జయమ్మ, మున్సిపాలిటీ చైర్‌పర్సన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య, మర్ల చంద్రారెడ్డి, బ్రహ్మానందరెడ్డి, గుంటుక వెంకట్‌రెడ్డి, బహునూతల నరేందర్, జటావత్ రవినాయక్, సత్యపాల్ రామలింగం, ప్రసాద్‌నాయక్, వెంకటయ్య, చాపల సైదులు, జాల పాపయ్య, సుజాతపాండునాయక్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఐసీడీఎస్ సీడీపీవో గంధం పద్మావతి, విజయలక్ష్మి, బీఆర్ఎస్ రాష్ట్ర నయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు వరం సీఎం సహాయనిధి: ఎమ్మెల్సీ



హాలియా, ప్రభాతవార్త ఫిబ్రవరి 2:

సీఎం సహాయనిధి నిరుపేదలకు వరంలాంటిదని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. గురువారం హాలియాలోని అనన్య వెంచర్‌లో నియోజకవర్గంలోని వివిద గ్రామాలకు చెందిన 33 మందికి 13 లక్షల 60వేల రూపాయాల విలువ గల చెక్కులను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమమే మన తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని, నిరుపేదలకు గొప్ప వరం సీఎం సహాయనిధి అని తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, గుర్రంపోడు జెడ్పీటీసీ గాలి రవికుమార్‌గౌడ్, తిరుమలగిరి ఎంపీపీ అంగోతు భగవాన్‌నాయక్, వైస్ ఎంపీపీ యడవల్లి దిలీప్‌రెడ్డి, కేవీ రామారావు, మన్నెం రంజిత్‌యాదవ్, ఎక్కలూరి శ్రీనివాస్‌రెడ్డి, పెద్దిరాజుయాదవ్, సర్పంచ్‌లు వద్దిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, కిరణ్, గోనే నరేందర్‌రావు, నారాయణరెడ్డి, సంధ్యరామునాయక్, శంకర్‌నాయక్, లక్ష్మణ్‌నాయక్, మనాది పురుషోత్తం, ప్రసాద్‌నాయక్, రమావత్ రవికుమార్, అనుముల అనంతరెడ్డి, బల్గూరి నగేష్‌గౌడ్, గుండెబోయిన కిరణ్‌కుమార్, శ్యాంసుందర్‌రెడ్డి, కోట్ల సైదులు, బత్తుల సంజయ్, బుర్రి పరమేష్, సజ్జాన్, పొదిల మల్లయ్య, పోలేపల్లి మల్లయ్య , లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# విద్యాభివృద్ధికి కృషి: ఎమ్మెల్యే భగత్



హాలియా, ప్రభాతవార్త ఫిబ్రవరి 2:

తెలంగాణ రాష్ట్రంలో విద్యాభివృద్ధికి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. అనుముల మండలం కొత్తపల్లి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 12,95,000లతో అధునిక వసతులను, పంగావానికుంట గ్రామంలో 6,10,000లో నిర్మించిన అధునిక వసతులను ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మన ఊరు మన బడి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నదని, రాష్ట్రంలోని అన్ని పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తూ పేద విద్యార్థులకు విద్యను అందిస్తుందన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, మార్కెట్ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు, ఎన్నమల్ల సత్యం, ఎమ్ఈవో బాలునాయక్, ఎంపీడీవో లక్ష్మి, పంగ లక్ష్మణ్, సర్పంచ్ బూడిద స్వాతి, మార్కెట్ డైరెక్టర్ ఉడుతూరిశ శ్రీనివాస్‌రెడ్డి, బూడిద శేఖర్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు ఊర్లగొండ వెంకటయ్య, పంగ బొర్రయ్య, అలుగుల కృష్ణారెడ్డి, నెమలి వెంకట్‌రెడ్డి, గార్లపాటి నరేష్, బూడిద శేఖర్, నర్సింగ్ శ్రీను, వార్డు మెంబర్ ఎల్లయ్య, ఊర అమలేష్, నరేష్, విద్యా కమిటీ చైర్మన్ కనకరాజు రాంఅంజనేయులు, రంగనాయక్, హెచ్ఎం సునీత, గ్రామ కార్యదర్శి సైదులు, స్టాఫ్ టీచర్ అలివేలు, అంగన్‌వాడీ టీచర్ సునిత తదితరులు పాల్గొన్నారు.

## క్యాలెండర్, వాల్‌పోస్టర్లు అవిష్కరణ

మిర్యాలగూడ క్రైం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



తెలంగాణ పంచాయతీ సెక్రటరీ 2023 క్యాలెండర్, వాల్‌పోస్టర్లు గురువారం మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడంలో గ్రామపంచాయతీ సెక్రటరీల పాత్ర ప్రధానమైందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ అసోసియేషన్ నల్లగొండ జిల్లా కమిటి ట్రెజరర్ శ్రావణ్‌కుమార్, గౌరవ అధ్యక్షులు యాదగిరి, ఉపాధ్యక్షులు డాకునాయక్, నరసింహస్వామి, పి.దుర్గయ్య, లింగయ్య, శ్రావణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కౌన్సిలర్ అమృతం దుర్గసత్యం అధ్వర్యంలో క్యాంపు

మిర్యాలగూడ అర్బన్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



పట్టణంలోని 41వ వార్డులోని ఎన్ఎస్‌పి క్యాంపు కాలనీలో క్వార్టర్లలో నివాసముంటున్న వారికి పర్మినెంట్ చేయాలని సాధన సమితి సభ్యులు కోరారు. గురువారం వార్డు కౌన్సిలర్ అమృతం దుర్గసత్యం అధ్వర్యంలో క్యాంపు క్వార్టర్ల సాధన కమిటి అవిర్భావ సమావేశం పలువురు సభ్యులు మాట్లాడుతూ 45 ఏండ్లుగా క్వార్టర్లలో నివాసం ఉంటున్నామని, శిథిలావస్థకు చేరిన వాటి కోసం లక్షలాది రూపాయలు ఖరుచ్చే చేసినట్లు పేర్కొన్నారు. జిఓ 58,59ల కింద తాము నివాసముంటున్న క్వార్టర్లు తమకే శాశ్వతంగా కేటాయించాలని కోరారు. అనంతరం 25మందితో నూతన కమిటిని ప్రకటించారు. అధ్యక్ష, కార్యదర్శులు ముత్తు లింగం, కుతుబుద్దీన్, సయ్యద్, మహేష్, లక్ష్మమ్మ, గంగాధర్, బిక్షం, జాని, భాస్కర్, విజయ్ తదితరులు ఎన్నికయ్యారు. తర్వాలో కార్యచరణను ప్రకటిస్తామని కమిటి పేర్కొన్నారు.

## అక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి: మాజీ రంగారెడ్డి

*ఐలాపురం(మిర్యాలగూడరూరల్), ఫిబ్రవరి 2 ప్రభాతవార్త*

మిర్యాలగూడ మండలం ఐలాపురం గ్రామపంచాయతీ అవసరాల కోసం కేటాయించిన ప్రభుత్వ భూమిని అధికారులు కాపాడాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. గురువారం మిర్యాలగూడ మండలంలోని ఐలాపురం గ్రామ సర్వేనెంబర్ 15లో భూ అక్రమనలను గ్రామస్తులతో కలిసి పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ గ్రామ యువత, విద్యార్థులు, క్రీడాకారులకు కేటాయించిన భూమిని స్థానిక సర్పంచ్ అక్రగమించాలను కోవడం శోచనీయమన్నారు. భూమి చుట్టూ ఏర్పాటు చేసిన కంచే తొలగించి,



అక్రమణదారులపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు డబీఖ్కార్ మల్లేష్, వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవినాయక్, మాజీ సర

## ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శిగా సైదమ్మ

*మిర్యాలగూడ రూరల్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త*



ఎంసిపిఐయు నల్లగొండ జిల్లా కార్యదర్శిగా మహిళా నాయకురాలు, మిర్యాలగూడ మండలం యాదాగ్రపల్లి గ్రామానికి చెందిన వస్కుల సైదమ్మను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి తెలిపారు. గురువారం స్థానిక ఎస్ఎన్డి గార్డెన్‌లో ధరావత్ మోహన్‌నాయక్, మాతంగి విశాలాంధ్ర అధ్యక్షతన జరిగిన ప్లీనరీ సమావేశంలో జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ ప్రజాపోరాటాలను బలోపేతం చేస్తూ ప్రజావ్యతిరేక కార్పోరేట్, సంపన్నవర్గాల కొమ్ముకాస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని గద్దెదించేందుకు ప్రజాస్వామ్య, లౌకికవాదులు సంఘటితంగా పోరాటం చేయాలన్నారు. రాబోయే ఎన్నికల్లో బహుజన లెఫ్ట్ పార్టీ 119 స్థానాల్లో పోటీ చేస్తుందని, అందుకు పార్టీ శ్రేణులు సమాయత్తం కావాలన్నారు. పార్టీ జిల్లా సహాయకార్యదర్శిగా వస్కుల గోపి, ప్రతినిధుల సభ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. అంతకు ముందు అమరవీరుల స్థూపం వద్ద పార్టీ కార్యదర్శివర్గ సభ్యులు వరికుప్పల వెంకన్న పార్టీ జెండాను అవిష్కరించి అమరవీరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కేంద్రకమిటి సభ్యులు వస్కుల మట్టయ్య, పార్టీ రాష్ట్ర కమిటి సభ్యులు ఏపూరి సోమన్న, వనం సుధాకర్, కుంభం సుకన్యలతో పాటు వివిధ ప్రాంతాల నుండి పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా శివదీక్షా మహాపడిపూ

*చౌటుప్పల్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని శ్రీశ్రీశ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయ ప్రాంగణంలోని శివదీక్షా సన్నిదాన ఆవరణలో గురువారం శివదీక్ష మహా పడిపూజను వేద పండితుల ఆధ్వర్యంలో కన్నుల పండుగగా నిర్వహించారు. శివ దీక్ష మండల ద్వాదశ జ్యోతిర్లింగాల మహాపడిపూజ శివభక్తులు అత్యంత వైభవంగా నిర్వహించారు. శివుడికి పంచామృత అభిషేకాలు, లక్ష బిల్వార్చన పుష్పాలతో పూజ నిర్వహించారు. అనంతరం పాలకుర్ల శివయ్య ఫౌండేషన్ చైర్మన్ పాలకుర్ల మురళి–భాను దంపతులు శివదీక్షా పరులకు అన్నదానం చేశారు. శివ దీక్షా పరులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన పోషకులను శివ స్వాములు ఆశీర్వదించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు చల్లమల్ల కృష్ణారెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ జెడ్పీటిసి బొల్ల శివశంకర్, గురుస్వాములు ఆదిమూలం శంకర్, జూలు శంకరయ్య, కుక్కల నర్సింమా, బీమగోని శ్రీరాములు, దోటి రమేష్, కొయ్యడ కృష్ణ, వెంకటరమణ, వీరమల్ల దాసు, బూరుగు ప్రభాకర్, ముప్పిడి కృష్ణ,



సదానంద, సింగనబోయిన రమేష్, శ్యామల సత్తిబాబు, సుర్వి నరసింహా, మధుసూదన్, వెన్నమల్ల రాజు, అర్చకులు సంతోష్‌కుమార్ తదితరులున్నారు.

## విగ్రహా ప్రతిష్టా మహోత్సవాలు

*బీబీనగర్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త*

బీబీనగర్ మండలం పడమటి సోమారం గ్రామంలోని శ్రీశ్రీశ్రీ లింగబస్వేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా విమాన గోపురం పున ప్రతిష్టా, ఆంజనేయస్వామి విగ్రహా పున ప్రతిష్టా, ఆలయ శిఖర ప్రతిష్టా మహోత్సవ వేడుకలు కన్నుల పండుగగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా గురువారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం హోమాలను నిర్వహించారు. శుక్రవారం ఉదయం ఆలయ గోపుర శిఖర ప్రతిష్ట, ఆంజనేయ స్వామి విగ్రహా పున ప్రతిష్టా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ వాకిటి బస్వారెడ్డి, సర్పంచు తలబోయిన గణేష్ యాదవ్, ఆలయ ఇఓ నరేందర్‌రెడ్డి, మాజీ జెడ్పీటిసి సందిగారి బస్వయ్య, ధర్మకర్తలు బొమ్మగోని అంజమ్మ, గోరుకంటి ముత్యాలు, గందు చంద్రయ్య, ఎర్రబోతు భాస్కర్, దాసరి బాలనర్సింహా, బద్దం అంజయ్య, వార్డు సభ్యులు, నాయకులు నిఖిల్, వేణు, విజయ్ తదితరులున్నారు.

## దివీస్ ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

*చౌటుప్పల్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త*

దివీస్ యాజమాన్యం గ్రామాల అభివృద్ధి కోసం అందిస్తున్న తోడ్పాటు అభినందనీయమని డి.నాగారం సర్పంచు కళ్లెం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. దివీస్ యాజమాన్యం డి.నాగారం గ్రామంలోని జెడ్పీ, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో మంగళవారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డా॥శశిధర్ ఆధ్వర్యంలో సుమారు 247 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలను నిర్వహించి ఉచితంగా సమకూర్చిన మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాధిక, పద్మ, దివీస్ సిఎస్ఆర్ ఇంచార్జీ వల్లూరి వెంటకరాజు, అధికారులు జి.వెంకటేశ్వర్లు వైద్య సిబ్బంది తదితరులున్నారు. అదే విధంగా మందోళ్లగూడెం గ్రామంలో దివీస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత పశువైద్య శిబిరంలో పశువైద్య అధికారి డా॥పృధ్వీరాజ్ ఆధ్వర్యంలో 105 ఆవులు, 106 గేదెలు, 470 మేకలకు వైద్య పరీక్షలను నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. ఈ సందర్భంగా పశువులకు, గేదెలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా సమకూర్చిన మందులను అందజేశారు.




ఈ కార్యక్రమంలో దివీస్ సిఎస్ఆర్ ఇంచార్జీ వల్లూరి వెంకటరాజు, అధికారులు ఎస్.సాయికృష్ణ, రైతులు పాడి రైతులు తదితరులున్నారు.

## ఎమ్మెల్సీ కవితకు ఆలయ ప్రతిష్టా మహోత్సవ ఆహ్వాన పత్రిక అందజేత



*బీబీనగర్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త*

బీబీనగర్ మండలం గూడూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ ఉమామహేశ్వర ప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయ పున ప్రతిష్టా మహోత్సవాలకు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు ఆహ్వాన పత్రాన్ని గురువారం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచు గడ్డం బాల్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, వార్డు సభ్యులు బాషబోయిన బాలప్రసాద్, ఇసారపు బాల్‌రాజు, బింగి శ్రీనివాస్, ఆలయ కమిటీ ప్రతినిధులు వనం వెంకటేవం, బోయపల్లి నర్సింహారెడ్డి, ముష్కె జైపాల్‌రెడ్డి, అంకార్ల అశోక్, రాగీరు శంకర్, గడ్డం దయాకర్‌రెడ్డి తదితరులున్నారు.

## జాతీయ స్థాయి థైక్వాండో పోటీలకు ఎంపికైన మోడల్ స్కూల్ విద్యార్థులు

*చౌటుప్పల్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త*

విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని ప్రభుత్వ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ దీప అన్నారు. ఇటీవల భువనగిరి, మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లాల్లో జరిగిన తైక్వాండో జిల్లా, రాష్ట్ర స్థాయి టోర్నమెంట్స్‌లో లక్కారంలోని ప్రభుత్వ మోడల్ స్కూల్‌కు చెందిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనపర్చి బంగారు, వెండి పథకాలను సాదించి జాతీయ స్థాయి టోర్నమెంట్స్‌కు ఎంపికైనట్లు ఆమె తెలిపారు. పాఠశాలకు చెందిన బట్టు నందిని 44 కిలోల విభాగంలో జిల్లా, బట్టు తేజస్విని 39 కిలోల విభాగంలో, పి.స్వాతి 36 కిలోల విభాగంలో రాష్ట్ర స్థాయి బండారు పథకాలను సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కాగా, కాసాని జాహ్నవి 37 కిలోల విభాగంలో ప్రతిభ కనపర్చి జాతీయ స్థాయి క్రీడలకు ఎంపిక అయ్యారు. గురువారం



పాఠశాల ఆవరణలో జాతీయ స్థాయి టోర్నమెంట్స్‌కు ఎంపికైన విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తైక్వాండో కోచ్ కొండ సైదులుగౌడ్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులున్నారు.

## అప్రజాస్వామిక విధానాలపై ఉద్యమాలకు సిద్ధం కావాలి

*చౌటుప్పల్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త*

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న అప్రజాస్వామిక విధానాలపై ఉద్యమాలకు సిద్ధం కావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహాంగీర్ అన్నారు. కందాల రంగారెడ్డి స్మారక భవన్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ధన వంతులకు పన్ను విధించే విధంగా




బడ్జెట్ పెట్టాల్సింది పోయి పేదోళ్లకు పన్ను విధించడం దారుణమన్నారు. సిపిఎం నాయకులు కృష్ణారెడ్డి, సైదులు, సంజీవరెడ్డి, మోహన్, బాలయ్య తదితరులున్నారు.

# పాత రుసుము ప్రకారమే వర్తక సంఘం లైసెన్సులు జారీ చేయాలి

చౌటుప్పల్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

వృత్తి, వ్యాపార లైసెన్సులను పాత రుసుము ప్రకారమే చేయాలని కోరుతూ వర్తక వ్యాపారులు గురువారం మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, కమిషనర్ నరేందర్‌రెడ్డిలకు వేర్వేరుగా వినతిపత్రాలను అందజేశారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో వర్తక సంఘం ప్రతినిధులు వారిని మర్యాద పూర్వకంగా కలిసి విన్నవించారు. గత కరోనా కాలం నుంచి వర్తక, వ్యాపారం చిన్నాభిన్నమౌతూ వచ్చిందన్నారు. ఉన్నత విద్యను అభ్యసించి ప్రభుత్వ ఉద్యోగాలు లేక వర్తక, వ్యాపారాల సముదాయాలను ఏర్పాటు చేసుకుని అనేక రకాల ట్యాక్సీలను చెల్లించడం మూలంగా జీవనం సాగించలేని దుర్భర స్థితిలో వ్యాపారులు ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం అధ్యక్షులు వీరం చంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి కర్నాటి శ్యాంప్రసాద్, ప్రతినిధులు డిల్లీ శంకర్‌రెడ్డి, గోశిక రాజేందర్, పున్న సత్యనారాయణ, జెల్లా భిఠం, మల్లేపల్లి సంజీవరెడిడ, అయ్యాడపు ప్రతాప్‌రెడ్డి, కాంశెట్టి చంద్రశేఖర్, సుంచు రాజు, మంచికంటి రమేష్, ఊర



కృష్ణమూర్తి, ఎస్.గణేష్, ఎం.యాదగిరి, సుభాష్‌చారి, చంద్రశేఖర్ తదితరులున్నారు.

# విద్యార్థులకు ఏకరూప దుస్తుల అందజేత

బీబీనగర్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



బీబీనగర్ మండల కేంద్రంలోని షెడ్యూల్డ్ కులాల బాలుర వసతి గృహాన్ని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి జయపాల్‌రెడ్డి గురువారం ఉదయం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. వసతి గృహంలోని వంటగది, డార్మెటరీని, టాయిలెట్స్, స్టాక్ రుములను, విద్యార్థులకు అందిస్తున్న టిఫిన్స్‌ను పరిశీలించారు. విద్యార్థులకు రెండు జతల చొప్పున డ్రస్సులు, ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్స్‌ను పంపిణీ చేశారు.

# భవన నిర్మాణ పనులు ప్రారంభం

బీబీనగర్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

బీబీనగర్ మండల కేంద్రంలో శ్రీయామ్ ల్యాబ్ సహకారంతో నూతనంగా నిర్మించబోయే అంగన్‌వాడి భవన నిర్మాణ పనులకు జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ స్థాయి సంఘం చైర్మన్, జెడ్పీటిసి గోలి ప్రణీత పింగల్‌రెడ్డి, సర్పంచు మల్లగారి భాగ్యలక్ష్మీ శ్రీనివాస్‌గుప్తాలు గురువారం శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మండల కో-ఆప్షన్ సభ్యుయు ఎండి.అక్బర్, ఉప సర్పంచు దస్తగిరి, మాజీ ఎంపిటిసి పంజాల వెంకటేశం, వార్డు సభ్యులు రొడ్ద యమున నర్సింహా, పంజాల పెంటయ్య, పంజాల సుజాత ప్రవీణ్, నెల్లుట్ల ప్రశాంతి శ్రీశైలం, బెండ ప్రవీణ్, మంగ లత లింగేష్, దారారి రవి, గోరుకంటి సత్యలక్ష్మీ, పంజాల సురేష్, పొట్ట శోభ పక్కీర్, సామల వేణు, పొట్ట రామాంజనేయులు, టంటం రాఘవేందర్, పింగల్ అన్న సేవాదళ్ అధ్యక్షులు ఎండి.మోయిన్, మంగ అశోక్, పిట్టల శ్రీనివాస్, ఎలుగల



నరేందర్, బొర్ర వెంకట్‌రెడ్డి, కట్ట ప్రభాకర్, గుదె శ్రీశైలం, పాముకుంట్ల రామాంజనేయులు, బింగి చంద్రశేఖర్ తదితరులున్నారు.

# కుష్ఠు వ్యాధి నివారణపై అవగాహన

సంస్థాన్‌నారాయణపురం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

సంస్థాన్‌నారాయణపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం విద్యార్థినీ, విద్యార్థులకు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కుష్ఠు వ్యాధి నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ బస్వరాజు అవగాహన కల్పించారు. శరీరంపై మచ్చలు ఏర్పడితే, ఆ మచ్చలపై స్పర్శ, దురద, నొప్పి, చెమట లేనట్లైతే వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించి తగిన చికిత్స తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ బి.మాతేశ్వరీ, గ్రంధపాలకులు లక్ష్మయ్య, ఎన్ఎస్ఎస్ అధికారులు ముత్యాలు, మాధవి, కళాశాల అధ్యాపకులు, వాలంటీర్లు తదితరులున్నారు.

# మన నిర్ణయంపైనే మన భవిష్యత్తు

సంస్థాన్‌నారాయణపురం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

మనం గొప్ప నిర్ణయాలను తీసుకుని ఉజ్వలమైన భవిష్యత్తును నిర్మించుకోవచ్చని వ్యక్తిత్వ వికాస నిపుణుడు జి.వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంపై సాయి ఓరల్ హెల్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం అంగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనం అనుభవిస్తున్న జీవితం, గతంలో మనం తీసుకున్న నిర్ణయాల ఫలితమేనన్నారు. గొప్ప నిర్ణయాలు గొప్ప ఫలితాలను అందిస్తాయన్నారు. మనం చదువు, కెరియర్, వ్యాపారం, మానవ సంబంధాలు, బావోద్వేగాలు, ఆర్థిక పరమైన విషయాల్లో నిరంతరం చైతన్యంతో నిర్ణయాలు తీసుకోవడం ద్వారా మన భవిష్యత్తును అద్భుతంగా నిర్మించుకోవచ్చన్నారు. ప్రణాళికా పద్ధతిలో విద్యను అభ్యసించాలన్నారు. సాయి ఓలర్ హెల్త్ ఫౌండేసన్ చైర్మన్ డా॥ఎస్.నారాయణ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం పలు




కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేందర్‌రెడ్డి తదితరులున్నారు.

# ఆలయ అభివృద్ధికి 5 లక్షలు విరాళం అందజేసిన కిషన్‌నాయక్

దేవరకొండ, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:




దేవరకొండ పట్టణంలో కొలువైన గరుడాది శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి ఆలయ కమిటీ సభ్యులు అడగగానే స్పందించి గురువారం టీపీసీసీ సభ్యులు, అఖిలబారత ఆదివాసి జాతీయ కాంగ్రెస్ ఆర్గోనేటర్ నేనావత్ కిషన్‌నాయక్ రూ. 5,00,000 విరాళం అందజేశారు. ఆలయ కమిటీ అధ్యక్షులు, మున్సిపాలిటి చైర్మన్ అల్లంపల్లి నరసింహాకు చెక్కు అందించారు. ఈ సందర్భంగా కిషన్ నాయక్ మాట్లాడుతూ దేవరకొండ పట్టణంలో ఉన్న గరుడాద్రి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి నా వంతు సహాయ సహకారులు ఎల్లవేళ్లలా ఉంటాయని ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు రమావత్ జగన్‌లాల్ నాయక్, శిరందాస్ కృష్ణయ్య, దొడ్డి అశోక్, నక్క వెంకటేష్, విదెల్ల వెంకటేశ్వర్లు, పానుగంటి మల్లయ్య, చిత్రం రమేస్ ఉన్నారు.

# బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

దేవరకొండ, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:

పీఏపల్లి మండలం కోదండపురంలో ఈ నెల 10 నుండి 16 వరకు నిర్వహించనున్న పద్మావతి, గోదాదేవిల సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్‌ను గురువారం దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ పీఏపల్లి మండలం బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 12న కళ్యాణోత్సవం, 14న రథోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఎంపీపీ వంగాల ప్రతాపరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వెలుగిరి వల్లపురెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ ముచ్చర్ల ఏడుకొండలు యాదవ్, అర్వపల్లి నరసింహ, తోటకూరి



పరమేష్, రమావత్ చందు, మద్దిమడుగు కర్ణయ్య, మైనం జానయ్య, బొడ్డుపల్లి కృష్ణ, శ్రీనివాస్, అంజిరెడ్డి, మహేస్, కిషన్ తదితరులు

# క్షేత్రపాలకులకు ఆలయంలో మహాలింగార్చన,

నల్లగొండఅర్బన్,2ఫిబ్రవరి, ప్రభాతవార్త:

శ్రీదేవి భూదేవి సహిత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయం నల్లగొండలోని హైదరాబాద్‌రోడ్‌లో బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం స్వామివారికి అభిషేకం ఆదిశంకరాచార్య,దత్తాత్రేయ స్వామి ,సాయిబాబాలకు అభిషేకం అర్చనలు,చండీయాగం నిర్వహించారు. క్షేత్రపాలకులకు ఆలయంలో మహాలింగార్చన, గరుడవాహన సేవ తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు.శుక్రవారం స్వామి వారి కళ్యాణం , అన్నదాన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఆలయ అర్చకులు పవన్ శర్మ,సాయి శర్మ, దివాకర్, శ్రీనివాస్ శర్మల ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ పూజా కార్యక్రమాల్లో కొండోజు పుల్లయ్య తన ధర్మపత్ని రామేశ్వరమ్మజ్ఞాపకార్థం 2లక్షల విలువగల వెండి కిరీటాన్నిస్వామివారికి సమర్పిస్తూ ఆలయ కమిటికి అందజేశారు. బిజెపి ఫ్లోర్ లీడర్ బండారు ప్రసాద్ ఆలయ అభివృద్ధికి గాను లక్షల రూపాయలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు కెవిఎన్ మూర్తి, కౌన్సిలర్ రావిరాల పూజిత వెంకటేశ్వర్లు, గుర్రం వెంకటేశ్వర్లు, పురుషోత్తం, గోపాలకృష్ణ, నూకల జయపాల్‌రెడ్డి, మేడ ప్రభాకర్,లింగారెడ్డి, రమా చంద్రయ్య, కృష్ణమాచారి, అగ్ని,వెంకట్‌రెడ్డి, యాదగిరిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# విశ్వకర్మల సంక్షేమంకోసం విశ్వకర్మయోజన

కేతేపల్లి,2ఫిబ్రవరి,ప్రభాతవార్త:

విశ్వకర్మ సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పేరుతో సంచలనాత్మకమైన నిర్ణయం తీసుకుంది.విశ్వకర్మలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించకపోయినా కేంద్ర ప్రభుత్వం గుర్తించినందుకు యావత్ విశ్వకర్మ సంతోష వ్యక్తం చేస్తున్నట్లు విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం జిల్లా నాయకులు తాడోజు నరసింహాచారి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కళ్లు తెరిచి విశ్వకర్మ కార్పోరేషన్, టెక్నిహాట్స్,ఇండస్ట్రియల్ కారిడార్స్ విశ్వకర్మబంధు ,50 సంవత్సరాలు నిండిన విశ్వకర్మ వృత్తి కళాకారులకు ఫించన్ వెంటనే కల్పించాలని డిమాండ్ చేశారు.

# మండల కేంద్రంలో ఎమ్మెల్యే రవీంద్రకుమార్ పర్యటన

## పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపన

చింతపల్లి,2ఫిబ్రవరి, ప్రభాతవార్త:

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వ కృషి చేస్తుందని దేవరకొండ శాసన సభ్యులు,బిఆర్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. గురువారం మన ఊరు మన ప్రభుత్వం ,మన పథకాలు కార్యక్రమంలో భాగంగా చింతపల్లి మండలం ప్రశాంతపూరి తండాలో రూ.20లక్షలతో సిసి రోడ్ల ప్రారంభోత్సవం, గ్రామ పంచాయితీ నూతన భవనానికి శంకుస్థాపన చేశారు.పొల్లెపల్లి రాంనగర్‌లో రూ.26లక్షలతో పాఠశాలలో మన మన బడి కింద మొదటి విడత కార్యక్రమం ఎమ్మెల్యే ప్రారంభించారు.గ్రామ ప్రజలు రవీంద్రకుమార్‌కి ఘన స్వాగతం పలికారు. అనంతరం వింజమూరి గ్రామంలో హజ్రత్ దావుద్ షాలిషరీఫ్ ఉర్సు ఉత్సవాలలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాడింగ్ కమిటి చైర్మన్,చింతపల్లి జెడ్‌పిటిసి కంకణాల వెంకట్‌రెడ్డి, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, రైతు బంధు అధ్యక్షులు



ఉజ్జిని విద్యాసాగర్‌రావు, స్థానిక సర్పంచ్ దండెకార్ లిలితాబాయి మోహన్, చింతపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ ప్రచారకార్యదర్శి వింజమూరి రవి. బిసి సెల్ మండల అధ్యక్షులు అండెకార్ అశోక్, బిఆర్ఎస్ నాయకులు దండెకార్ ప్రసాద్, ఆరెకంటి చంద్రయ్య, ముద్దం కృష్ణయ్య, బిచ్చునాయక్, ఆరెకంటి జంగయ్య, కుంభం శ్వేత శ్రీశైలం గౌడ్, ఆలంపల్లి వెంకటయ్య,పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేయాలి

చింతపల్లి,2ఫిబ్రవరి, ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేయాలని చింతపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం అన్నారు. ఆయన ఆధ్వర్యంలో గురువారం తీదేడు(వెంకటంపేట)గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఏర్పాటు చేశారు. తిదేడు గ్రామ శాఖ అధ్యక్షుడుగా శివర్ల శంకర్‌యాదవ్, ఉపాధ్యక్షులుగా గంటేల శ్రీనివాస్, రాశికా శంకర్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి సందే భిక్షం, కోశాధికారిగా తిరుమని రమేష్, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా సందే కిరణ్, ఉపాధ్యక్షులుగా దాసరి శ్రీశైలం, రాశిక వెంకటేశ్, ప్రధాన కార్యదర్శి గంటేల నరేష్ ,కోశాధికారి గుండబోయిన వెంకటేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.దేవరకొండ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని నాగభూషణం పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తీవేడు సర్పంచ్ కాయితిని జితేందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్‌యాదవ్, గడ్డం పురుషోత్తంరెడ్డి, సొసైటీ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య, మాజి ఎంపిపి వంకుడోతు రవి, వర్కింగ్ ప్రెసిడెంట్ కసారపు శ్రీనివాస్, సోసైటీ వైస్ చైర్మన్ నల్ల సుదాకర్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు జంజీర్ ,ఎలిమినేటి నరసింహ, మాజి సర్పంచ్ రావు వెంకతనర్సింహారావు,మాజి సర్పంచ్ పల్లా వెంకటయ్య , మఢఉ మీనారావు, షైక్ బాలేమియా, గునమోని శ్రీనివాస్ ముదిఆజ్, కల్లు శ్రీను, నిమ్మల రాజశేఖర్‌రెడ్డి సందే లక్ష్మయ్య,దొడ్డ శ్రీను, అంకం చెన్నయ్య, కాయితి వెంకట్‌రెడ్డి, మొరుపోజు లక్ష్మిపతి, మర్ల రాములు, పల్లెటి నర్సింహ,సందె వెంకట్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు.

# చెరుకు మిషన్‌ను ప్రారంభించిన దివ్యాంగుల కమిటీ రాష్ట్ర నాయకుడు

తుర్కపల్లి ప్రభాతవార్త:

తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన కోట రామస్వామి ఏర్పాటు చేసిన చెరుకు మిషన్ ప్రారంభానికి రాష్ట్ర దివ్యాంగుల కమిటీ విహెచ్పిఎస్ సీనియర్ నాయకుడు ధరణికోట నరసింహ గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విహెచ్పిఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య బాలాజీ, జిల్లా దివ్యాంగుల సమన్వయ కమిటీ సభ్యులు ఎల్లోజ్ వెంకటేశ్వర్లు, కోట రామస్వామి, ఆకుల నరసింహ, తుర్కపల్లి ఉపసర్పంచ్ తలారి హేమలత, మాజీ ఎంపీటీసీ తలారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# మృతుల కుటుంబాలకు బియ్యం పంపిణీ

తుర్కపల్లి ప్రభాతవార్త:

తుర్కపల్లి మండలం వీరారెడ్డి గ్రామానికి చెందిన ఆలకుంట అబ్బయ్య, కొంతం బిక్షపతిలు అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబాలను పరామర్శించి కుటుంబానికి 50 కీలోల బియ్యాన్ని సర్పంచ్ జక్కుల శ్రీవాణి వెంకటేష్ గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కానుగంటి భాస్కర్‌యాదవ్, బిజెపి గ్రామశాఖ అధ్యక్షుడు ఏసబోయిన నాగరాజు, మండల నాయకులు బరిగే మహేందర్, తాటికొండ నరసింహులు, తాటికొండ ప్రకాష్, యాశబోయిన క్రాంతి, శ్రావణకుమార్, కొంత నరసింహులు, బాల్రాజు, కొంతం సత్యనారాయణ, వల్లెపు అజయ్, వల్లపు నరేష్, దడ్ల శ్రీను, ఆలకుంట లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్‌లో చేరికలు

కేతేపల్లి,2ఫిబ్రవరి,ప్రభాతవార్త:



కేతేపల్లి మండలం కొండకింది గూడెం గ్రామానికి చెందిన వివిద పార్టీలకు చెందిన పలువురు గురువారం మాజి ఎమ్మెల్యే వేముల వీరేశం సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి ముఖ్యమంత్రి కెసిఆర్ దేశంలో గుణాత్మక మార్పుకోసం జాతీయ రాజకీయాల్లోకి వెళ్లారని వేముల వీరేశం అన్నారు.ప్రజా సంక్షేమం, విధానాలు బిఆర్ఎస్ వేదికగా దేశం మొత్తానికి అమలు జరుగుతుందని అన్నారు.

# బాధిత కుటుంబానికి భరోసా

తిప్పర్తి,2ఫిబ్రవరి, ప్రభాతవార్త:



మండలంలోని మర్రిగూడెం మండలానికి చెందిన బొంగరాల లింగయ్య నాలుగు రోజుల క్రితం చనిపోవడంతో నల్లగొండ జెడ్‌పి ఫ్లోర్ లీడర్, తిప్పర్తి జెడ్‌పిటిసి పాశం రామ్‌రెడ్డి సహకారంతో సర్పంచ్ పోకల సతీష్,ఉప సర్పంచ్ శ్రీశైలం,బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు మారుపాక కొండయ్యలు కలిసి లింగయ్య కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పోకల సతీష్ మాట్లాడుతూ మర్రిగూడెం గ్రామంలో ప్రతి పేద కుటుంబానికి జెడ్‌పిటిసి అండగా ఉంటున్నారని అన్నారు.లింగయ్య కుటుంబాన్ని జెడ్‌పిటిసి పాశం రామ్‌రెడ్డి సహకారంతో అన్ని విధాల ఆదుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బొంగరాల అంజయ్య, పోకల వెంకన్న, ఏసబోయిన మల్లయ్య,వరకాల ఎల్లమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# పేదకుటుంబాలకు ఆర్థిక సహాయం

## పిల్లి రామరాజు యాదవ్

నల్లగొండఅర్బన్,2ఫిబ్రవరి, ప్రభాతవార్త:



నియోజకవర్గంలో వివిద కారణాలతో చనిపోయినవారి కుటుంబాల సభ్యులకు గురువారం బిఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్, ఆర్‌కెఎస్ ఫౌండేషన్ చైర్మన్, 8వ వార్డు కౌన్సిలర్ పిల్లి రామరాజు యాదవ్ ఆర్థిక సహాయం అందించారు. మాడ్గులపల్లి మండలం చెర్వుపల్లికి చెందిన కొలగొట్ల వెంకట్‌రెడ్డి కుటుంబ సభ్యులకు 10వేల రూపాయలు,అదే గ్రామానికి చెందిన మర్రి కళమ్మ కుటుంబ సభ్యులకు 10వేలు,నల్లగొండ మున్సిపాలిటీ బ్లూహిల్స్ కాలనీకి 25వ వార్డుకి చెందిన మేడారం పార్వతమ్మ కుటుంబ సభ్యులకు 10వేలు, అదేవిదంగా రంగారెడ్డి నగర్ గొల్లగూడానికి చెందిన మేడబోయిన చంద్రమ్మ కుటుంబానికి 10వేల చొప్పున 5కుటుంబాలకు 50వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ బొజ్జ శంకర్, ఎంఆర్‌పిఎస్ జిల్లా నాయకులు బకరం శ్రీనివాస్,ప్రభు,చారి,రసమళ్ల నాగరాజు,గెండెబోయిన శివ, వడ్డె సైదిరెడ్డి, ఇటికల నాగిరెడ్డి, ప్రవీణ్ రెడ్డి,తదితరులు ఉన్నారు.

## వివిధ పార్టీల నుండి బిఆర్ఎస్‌లో చేరిక

వలిగొండ ప్రభాతవార్త:



మండలంలోని మొగిలిపాక్ గ్రామానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన యువకులు గురువారం మత్స్యగిరిగుట్ట చైర్మన్ ముద్దసాని కిరణ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్‌రెడ్డి సమక్షంలో హైదరాబాద్ క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీలో చెరగా ఎమ్మెల్యే వారికి పార్టీ కండవాలు కప్పి, సాదరంగా ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చెరుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకట్‌రెడ్డి, మండల రైతు కోఆర్డినేటర్ పడమటి మమత, నరేందర్‌రెడ్డి, పొగిలిపాక రమేష్, పట్టణ పార్టీ అధ్యక్షులు లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## పోచంపల్లి చేనేత కార్మికుల కళ అద్భుతమైనది

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:



భూదాన్ పోచంపల్లి చేనేత కార్మికుల కల అద్భుతమైనదని పంచాయతీరాజ్ డిప్యూటీ డైరెక్టర్ అన్నారు. గురువారం పోచంపల్లి పురపాలక కేంద్రంలో భోగ బాలయ్య చేనేత కార్మికుడు రూపొందించిన పదివేల రంగులతో రూపొందించిన భారతదేశ చిత్రపటం డబల్ ఇక్కత్తో రూపొందిండవం పట్ల కళాకారులు నైపుణ్యాన్ని ఆయన కొనియాడారు. పంచాయతీరాజ్ డిప్యూటీ డైరెక్టర్ ఆధ్వర్యంలో మిజోరంకు చెందిన 20 మంది ప్రతినిధులు చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం గ్రామంలో చేనేత కార్మికులపై క్షేత్రస్థాయిలో అధ్యయనంలో భాగంగా పోచంపల్లిలో సందర్శించారు. ఈ సందర్భంగా పోచంపల్లి చేనేత కళాకారులు నైపుణ్యం చాలా గొప్పదని ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిందని కళాకారులను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా హ్యాండ్లూమ్ ఏడి విద్యాసాగర్ చేనేత సంఘం పర్సనల్ ఇన్చార్జ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నాగార్జునరెడ్డి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటు

మాడ్గులపల్లి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



మాడ్గులపల్లి మండలం కేశవపురం గ్రామపంచాయతీ సర్పంచ్ నర్మటి నాగార్జునరెడ్డి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం రాత్రి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న డిసిసి అధ్యక్షులు శంకర్‌నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండేటి మల్లయ్య, మాడ్గులపల్లి జడ్పిటిసి సైదులు కేశవపురంలోని నాగార్జునరెడ్డి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి నిత్యం ప్రజా సమస్యలు, కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు నాగార్జునరెడ్డి చేసిన సేవలు మారవలేనివన్నారు. నాగార్జునరెడ్డి మృతి పట్ల ఎమ్మెల్సీ కోటిరెడ్డి సంతాపం: మాడ్గులపల్లి మండలం కేశవపురం గ్రామపంచాయతీ సర్పంచి నేర్మటి నాగార్జునరెడ్డి అకాల మరణం పట్ల శాసనమండలి సభ్యులు ఎంసి కోటిరెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాగార్జురెడ్డితో తనకున్న సంబంధాన్ని గుర్తు చేసుకున్నారు.

## క్యాలెండర్ అవిష్కరణ

వేములపల్లి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



వీడియో గ్రాఫర్స్ వేములపల్లి మండల కమిటి 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను గురువారం మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ ఎస్.శ్రీను అవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సమాజరుగ్మతలను రూపుమాపేందుకు మండల పరిధిలో జరుగుతున్న చట్ట వ్యతిరేకమైన అసాంఘీక కార్యకలాపాలను అణిచివేసేందుకు ఫోటోగ్రఫీలో ఉన్నటువంటి ఫోటో, వీడియో గ్రాఫర్స్ పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫోటో, వీడియో గ్రాఫర్స్ వేములపల్లి మండల కమిటి అధ్యక్షులు పగిళ్ల ప్రభాకర్, ఉపాధ్యక్షులు శంకర్, కోశాధికారి రాంబాబుతో పాటు గంజి శ్రీనివాస్, శశిధర్, శేఖర్, శ్రీకాంత్, శ్రీను, చంటి, భాస్కర్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తుల గడువు పెంపు

త్రిపురారం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

తెలంగాణ అదర్శ పాఠశాలలో 2023-24 విద్యా సంవత్సరానికి గాను 6వ తరగతితో పాటు 7 నుండి 10వ తరగతి వరకు ఖాళీలను భర్తీ చేసేందుకు అన్‌లైన్ దరఖాస్తు గడువు ఈనెల 15 వరకు పెంచినట్లు కంపసాగర్ అదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ బూర్గు నిర్మల తెలిపారు. ఈ మేరకు మోడల్ స్కూళ్ల అదనపు సంచాలకులు ఉషారాణి ప్రకటనలో తెలియజేసినందున అభ్యర్థులు ఈ విషయాన్ని గమనించి నిర్ణీత సమయంలో సొసైటీ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై ముగిసిన శిక్షణ

త్రిపురారం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



కంపసాగర్ కృషివిజ్ఞానకేంద్రంలో ప్రకృతి వ్యవసాయంపై రెండు రోజులుగా రైతులకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమం గురువారం ముగిసింది. ఈ సందర్భంగా రైతులనుద్దేశించి కృషివిజ్ఞానకేంద్రం కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ద్వారా భూమి అరోగ్యంతో పాటు జీవవైవిద్యాన్ని పెంచవచ్చునన్నారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయం చేసే అనుభవ రైతులు వారి అభిప్రాయాలను తెలియజేశారు. జీవామృతం తయారు చేసుకునేందుకు రైతులకు డ్రమ్ములు పంపిణీ చేశారు. అనంతర వారికి ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ భరత్, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

## దాతల సహకారంతో పాఠశాలకు బెంచీలు

కట్టంగూర్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



పాఠశాలలో దాతల సహకారంతో విద్యార్థులకు డెస్క్ బెంచీలు, విద్యార్థుల బోధనకు ఉపయోగపడు రకరకాల పేయింటింగ్స్ వేయించడం ఎంతో అభినందనీయమని మండల విద్యాధికారి మేక నాగయ్య పేర్కొన్నారు. ఈమేరకు మండలంలోని ముత్యాలమ్మగూడెం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు దాతలు తరాల రాఘవులు, నంద్యాల హరీందర్, వస్తువుల హన్మయ్య, సుంకరబోయిన ఆంజనేయులు, ఇటికాల జగన్మోహనాచారి, జెల్ల మల్లికార్జున్‌ల సహకారంతో పాఠశాలకు బెంచీలను సమకూర్చి, గోడలపై పెయింట్‌గలను వేయించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎంఇఒ దాతలను, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మల్లికార్జున్, ఉపాధ్యాయురాలు భవానిలను అభినందించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ సుంకరబోయిన వెంకన్న, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పీఎం విశ్వకర్మ సమ్మాన్ పథకం పట్ల హర్షం

రామన్నపేట, ఫిబ్రవరి2 ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో చేతివృత్తులకు అధిక ప్రాదాన్యం ఇస్తూ పీఎం విశ్వకర్మ సమ్మాన్ యోజన పథకం ప్రవేశపెట్టడం హర్షనీయమని జిల్లా విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం ఉపాధ్యక్షులు కన్నెగంటి వెంకటేశ్వరాచారిఅన్నారు. ఈ సందర్భంగా గత 75 ఏండ్లుగా ఏ ప్రభుత్వం ఇలా ంటి నిర్ణయాలు తీసుకోలేదని, ఎంతో వెనుకబడిపోయిన విశ్వకర్మలకు మేలు జరుగుతుందని అన్నారు. ఆర్థిక సంక్షేమ పథకాన్ని పార్లమెంట్‌లో ప్రకటించినందుకు భారత ప్రదాని నరేంద్రమోడి, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, కేంద్ర ప్రభుత్వ మంత్రులందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘం జిల్లా కార్యదర్శి చెల్లేటి పాండురంగాచారి, మండల ప్రధాన కార్యదర్శి కాన్జోజు శ్రీనివాసాచారి, ఉపాధ్యక్షులు ఆకవరపు శ్రీనివాసాచారి, కంజోజు పాండురంగాచారి, మారోజు రాఘవాచారి తదితరులు పాల్గొన్నారు.

## వంజరి భవన్ భూమిపూజ నిర్మాణ కార్యక్రమానికి అధిక సంఖ్యలో పాల్గొనాలి

రామన్నపేట, ఫిబ్రవరి2 ప్రభాతవార్త



ఈ నెల 4న ఉప్పల్ భగాయత్‌లో వంజరి భవన్ భూమిపూజ కార్యక్రమానికి అదికసంఖ్యలో తరలిరావాలని వంజరి సంఘం రాష్ట్ర నాయకులు రత్న భిక్షపతి ,సాల్వేరు శ్రీనివాస్ ,బెండ కృష్ణులు పిలుపునిచ్చారు. గురువారం సంఘం క్యాలెండర్‌ను వారు ఆవిశ్కరించి మాట్లాడుతూ వంజరి సంఘం బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు బట్టె క్రిష్ణమూర్తి, సాల్వేరు అశోక్, సాల్వేరు లింగం, జాద సంతోష్, సాల్వేరు ప్రవీణ్, బట్టె క్రాంతి, ఆముద లక్ష్మణ్, కాలేరు నటరాజ్, ఆముద అంజయ్య పాల్గొన్నారు.

## నేడు మండల కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం

రామన్నపేట, ఫిబ్రవరి2 ప్రభాతవార్త

రామన్నపేట మండల కేంద్రంలోని జిఎంఆర్ ఫంక్షన్ హాలులో కాంగ్రెస్ పార్టి మండల కార్యకర్తల సమావేశం శుక్రవారం నిర్వహించనున్నట్లు మాజి



ఎంపిటిసి సాల్వేరు అశోక్, పట్టణ అధ్యక్షులు ఎండి జమీరుద్దీన్, తెలిపారు. గురువారం స్థానిక రహదారి బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సమావేశానికి ముఖ్య అతిదులుగా పిసిసి ప్రదాన కార్యదర్శి కొండేటి మల్లయ్య, జిల్లా అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్ రెడ్డిలు హాజరవుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మండల ఎస్సి సెల్ అధ్యక్షులు గురుకు శివ, నాయకులు ఎజాస్, అయ్యాడపు నర్సిరెడ్డి, నంగునూరు యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల పటిష్టతే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే

త్రిపురారం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం పేద విద్యార్థులకు నాణ్యమైన, మెరుగైన, నైతిక విలువలతో కూడిన కార్పొరేట్‌కు విద్యకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో మౌళిక సదుపాయాలను మెరుగుపరిచి వాటి పటిష్టతే లక్ష్యంగా పనిచేస్తుందని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. గురువారం మండలంలోని చౌళ్లతండాలో రూ.5లక్షల23వేలు, పలు తండాలోని రూ.10.5లక్షలతో మన ఊరు-మనబడి కార్యక్రమంలో మౌళిక వసతులు కల్పించిన ప్రాథమిక పాఠశాలలను ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్, ఎంపిపి అనుముల పాండమ్మ, జడ్‌పిటిసి భారతి, ఎఎంసి చైర్మన్ మర్ల చంద్రారెడ్డిలతో ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిని సమానస్థాయిలో అమలు చేస్తూ ప్రభుత్వ పాఠశాలలో మరమ్మతులు, అదనపు తరగతి గదులు, వంటగది నిర్మాణం, తాగునీటి వసతులు, విద్యుత్ సౌకర్యం తదితర 12అంశాలతో కూడిన మౌలిక వసతుల కల్పనకు



అధిక ప్రాధాన్యతనిస్తుందన్నారు. రాష్ట్రంలోని ఎస్‌సి,ఎస్‌టి, మైనార్టీ గురుకుల పాఠశాలల ఏర్పాటు చేసి పేద, మధ్యతరగతి విద్యార్థులకు కార్పొరేట్‌స్థాయి విద్యనందిస్తుందని, అందులో భాగంగానే ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలలో అంగ్లమాధ్యమాన్ని ప్రవేశపెట్టిందన్నారు. మొదటి దశలో నాగార్జునసాగర్ నియోజకవర్గంలో వంద పాఠశాలలను 20కోట్లతో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. మంత్రి సత్యావతిరాథోడ్ సహకారంతో రాగడపలో 4 ఎకరాల ప్రభుత్వ స్థలంలో గిరిజన రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ ధనావత్ జయరాం నాయక్, ఎంపిడిఓ అలివేలు మంగమ్మ, అర్అండ్‌బి డిఇ గణేష్, ఎంఇఓ బాలాజీ నాయక్, గెజిటెడె ప్రధానో పాధ్యాయులు కర్నాటి వెంకటేశ్వర్లు, లావూరి వెంకన్న నాయక్, ఎఎంసి డైరెక్టర్ తిక్కనబోయిన నాగరాజుయాదవ్, సర్పంచులు వాంకుడోతు లలిత, పానుగోతు సంతోషి, శ్రావణ్ కుమార్, సుశీల్‌నాయక్, శ్రీనివాస్‌రెడ్డి , చెవుల రామయ్య, ఎంపిటిసి రవి, టిఅర్ఎస్ మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు నరేందర్, ఫామోజు వెంకటాచారి, నాయకలు రామచంద్రయ్య, మడుపు వెంకటేశ్వర్లు, మాధ ధనలక్ష్మి, బాల్తి శ్రీనివాస్, ఎఇలు శిరీష్‌కుమార్, వెంకట్‌రెడ్డి, మోహన్‌గాంధీ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఫరీదా, అంగ్ల, గణిత నైపుణ్యాలను మెరుగుపరిచిన అయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వాసు, అంబటి సైదిరెడ్డి లను అభినందించారు. విద్యాకమిటి చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలో చేరిన వారిని ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే, జడ్పీ చైర్మన్

## ప్రతీ కార్యకర్త కుటుంబానికి అండగా ప్రభుత్వం

## అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరికలు

## ఎమ్మెల్యే చిరుమర్తి

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

బిఆర్ఎస్ కుటుంబంలోని ప్రతీ కార్యకర్త కుటుంబానికి గులాబీ పార్టీ అండగా ఉంటుందని వారి శ్రేయస్సు కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నారని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమిర్త లింగయ్య అన్నారు.గురువరాం నార్కట్పల్లి క్యాంపు కార్యాలయంలో కట్టంగూరు మండలం ఐటిపాముల గ్రామ పంచాయితీ పరిధిలోని రసూల్‌గూడెం గ్రామానికి చెందిన 200 మంది వివిధ పార్టీల నాయకులు పిఎసిఎస్ చైర్మన్ నూక సైదులు ఆధ్వర్యంలో జడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యల సమక్షంలో బార్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో చేపడుతున్న ప్రజాసంక్షేమ పథకాలు, రాష్ట్ర అభివృద్ధిని చూసి ప్రజలు బీఆర్ఎస్‌కు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని అన్నారు. టీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చాక గ్రామాలు, పట్టణాల రూపురేఖలు మారిపోయాయని అన్నారు. నకిరేకల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. ప్రతి కార్యకర్త క్రమశిక్షణ, నిబద్ధతతో పనిచేసి నియోజకవర్గ అభివద్ధిలో భాగాస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన వారిలో దొమ్మటి గణేష్, ముత్యాల మల్లేష్, చిర్రబోయిన మల్లేష్, ముక్కర నాగరాజు, బొబ్బలి శంకర్, ముక్కర విజయ్ కుమార్, కందుల కృష్ణ, గోలి నాగరాజు, తిరుగుడు గంగులు, చిర్రబోయిన పద్మ, గజ్జి సక్కుబాయి, జంగిలి యాలేందర్ తదితరులు ఉన్నారు.

# బీఆర్ఎస్‌తోనే దేశానికి వెలుగు

## దేశ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడానికి పుట్టిందే బీఆర్ఎస్

## మంత్రి జగదీశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

మోతె, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:

బీఆర్ఎస్ తోనే దేశానికి వెలుగు అని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు.దేశ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడానికి పుట్టిందే బీఆర్ఎస్ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ బీఆర్ఎస్ తోనే దేశానికి వెలుగు అని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. దేశ ప్రజల ఆకాంక్షలను నెరవేచ్చడానికి పుట్టిందే బీఆర్ఎస్ అని దేశ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన నిర్వహించడంలో మోడీ ప్రబుత్వం విఫలమైతే, ప్రశ్నించడంలో కాంగ్రెస్ పార్టీ ఘోరంగా వైఫల్యం చెందిందని హెద్దేవా చేశారు. కోదాడ నియోజవకర్గంలో మోతె మండల మాజీ ఎంపీపీ లింగారెడ్డి తో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆ పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరిన నేపథ్యంలో మామిళ్లగూడెంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో రాజకీయ ప్రలోబాలు లేనీ రాష్ట్రం తెలంగాణ అని, ప్రజల ఆకాంక్షలకు వ్యతిరేకంగా పాలిస్తున్న మోడీని ప్రశ్నించడంలో కాంగ్రెస్ విఫలం



అయిందని, దేశంలో దివాలా తీసిన కాంగ్రెస్ పార్టీ, రాష్ట్రంలో సైతం చేవచచ్చిందని, ప్రజలకు ఏమి కావాలో తెలుసుకుని తెలంగాణను నంబర్‌వన్‌గా నిలబెట్టిన పాలకుడు కేసీఆర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కోదాడ ఎంపీపీ చింత కవిత రెడ్డి, మండల పార్టీ అద్యక్షులు శీలం సైదులుయాదవ్, జిల్లా నాయకులు ఏలూరు వెంకటేశ్వరరావు, ఆయా మండలాల అధ్యక్షులు, సొసైటి చైర్మన్లు కొండపల్లి వెంకటరెడ్డి, ముప్పాని శ్రీదర్‌రెడ్డి, మాజీ జడ్పిటీసీ రామకోటయ్య, మండల పార్టీ ఉపాధ్యక్షులు కారింగుల



శ్రీనివాస్‌గౌడ్, దేవుల, పిట్టల నగేస్, సర్పంచులు పోరం అద్యక్షులు పోనుగంటి నరసింహారావు, ఎంపీటీసీల పోరం అధ్యక్షులు వెంకన్న, యూత్ అద్యక్షులు జానీ పాషా, ఉపాధ్యక్షులు సతీస్‌యాదవ్, మండల నాయకులు నూకల శ్రీనివాస్‌రెడ్డి, మిక్కిలినేని సతీష్, ఆయా గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామశాఖ అధ్యక్షులు, వార్డు మెంబర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# నిర్మలా సీతారామన్ బడ్జెట్ కార్పోరేట్ శక్తులకు అనుకూలం

నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టిన బడ్జెట్ కార్పొరేట్ శక్తులకు అనుకూలమని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతా రాములు అసహనం వ్యక్తం చేశారు. ఈ బడ్జెట్‌ను చూస్తే ఇంటి పేరు కస్తూరి ఇంట్లోకి వెళ్తే గబ్బిలంలా ఉందన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని దొడ్డి కొమురయ్య భవనంలో ఏర్పాటు చేసిన విలే కరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిజెపి బడ్జెట్ పేద రికాన్ని రూపుమాపేదిగా లేదని, తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం చేసేదిగా ఉందని విమర్శించారు. వ్యవ సాయంలో సంక్షోభాన్ని నివారించే విధంగా కేంద్ర బడ్జెట్‌లో కేటాయింపులు లేవన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ల రుణమాఫీకి రూ. 11 లక్షల కోట్లను మంజూరు చేయగలిగింది కానీ రైతుల సంక్షేమం కోసం నాలుగు లక్షల కోట్లను కేటాయించలేకపోవడం దుర్మార్గమన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో బడ్జెట్ కేటాయింపులను పరిశీలిస్తే ఈ బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి కేటాయింపులు రూ. 28 వేల కోట్లు, ఎరువుల సబ్సిడీలో రూ. 50 వేల కోట్లకు కోతలు విధించారన్నారు. అలాగే పంటల భీమా పథకానికి 12 శాతం, ప్రధాన మంత్రి కిసాన్ యోజన పథకానికి 13 శాతం కేటాయింపులు తగ్గించారన్నారు. విపత్తుల కారణంగా పంట నష్టపోయిన రైతాంగాన్ని, రైతులు పండించిన పంటకు కనీస మద్దతు ధర, క్రాప్ ఇన్స్యూరెన్స్‌కు కేటాయింపులు లేవన్నారు. కేవలం ఇది కార్పోరేట్ల బడ్జెట్ అని, పేద, మధ్య తరగతికి ఏ మాత్రం ప్రయోజనం లేదని విమర్శించారు. కనీస మద్దతు ధర గ్యారెంటీ చట్టం కోసం రైతులు ఉద్యమిస్తున్న తరుణంలో బడ్జెట్‌లో ఆ ప్రస్తావన లేదని వాపోయారు. ప్రజా వ్యతిరేకమైన బడ్జెట్‌కు వ్యతిరేకంగా ప్రజలు పెద్ద ఎత్తున ఉద్య మించాలని, నిర్మాణాత్మక పోరాటాలు చేయాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా సిపిఎం కార్యదర్శివర్గ సభ్యులు బండ శ్రీశైలం, పాలడుగు నాగా ర్జున, యాదగిరిరావు, దోనూరి నర్సిరెడ్డిలు పాల్గొన్నారు.

# ఫార్చ్యూనర్ వాహనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్సీ రవీందర్‌రావు

నకిరేకల్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

మండల పరిషత్ అధ్యక్షులు బచ్చుపల్లి శ్రీదేవిగంగాధర్‌రావు నూతనంగా కొనుగోలు చేసిన ఫార్చ్యూనర్ వాహనాన్ని గురువారం ఉమ్మడి నల్లగొండ జిల్లా బీఆర్ఎస్‌పార్టీ ఇన్‌చార్జి, శాసన మండలి సభ్యులు తక్కెళ్లపల్లి రవీందర్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా రవీందర్‌రావు మాట్లాడుతూ ప్రజలకు నిత్యం అందు బాటులో ఉంటూ మరింత చేరువకావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బుచ్చపల్లి శ్రీదేవి, జిల్లా నాయకులు బచ్చుపల్లి గంగాధర్‌రావులు పాల్గొన్నారు.

వార్త
విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
నల్గొండ జిల్లా :
యాదగిరి గుట్ట, యాదాద్రి, భువనగిరి, భువనగిరి టౌన్, భువనగిరి రూరల్, భువనగిరి క్రైం
సంప్రదించాల్సిన చిరునామా
జె వెంకటరత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364